teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ పోలీస్ శాఖ


ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025లో వెల్లడి రాష్ట్ర పోలీసులను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



ములుగు | సంపుటి : 03 | సంచిక : 335 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 25 ఏప్రిల్ 2025 | పేజీలు : 08 | వెల ' 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తుది దశ విచారణ మొదలు పెట్టిన పీసీ ఘోష్ కమిషన్




**400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు సమాచారం**

**దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన కమిషన్**

**ఫైనల్ రిపోర్టుకై ఎదురుచూస్తున్నట్లు సమాచారం**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని బ్యారేజీల నిర్మాణాల అవకతవకలపై ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గురువారం నుంచి తుది దశ విచారణ మొదలు పెట్టింది. ఇప్పటికే అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులను ప్రశ్నించిన కమిషన్ దాని ఆధారంగా 400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు తెలిసింది. దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన

మిగతా 2 లో

## భారత్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్

సమ్మిట్ కు రానున్న 100 దేశాలకుపైన ప్రభుత్వ అధినేతలు, నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలు



02



# తెలంగాణ ప్రభుత్వం అలర్ట్

కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా సెక్యూరిటీని అలర్ట్ చేసింది.

- ఉగ్రదాడి తరుణంలో కేంద్ర నిఘావర్గాల హెచ్చరిక
- ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం
- భారత్ సమ్మిట్, మిస్ వరల్డ్- ఈవెంట్లు ఉండటంతో అలర్ట్
- పోలీసులకు సవాల్ గా మారిన ముఖ్య ఈవెంట్ల నిర్వహణ

02



## హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు

ఒకేసారి 13 మంది హవాలా ఆపరేటర్ల ఇళ్లలో సోదాలు

- సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా తనిఖీలు
- పలువురిని అదుపులోకి తీసుకున్న అధికారులు
- సినీ నటుడు మహేశ్ బాబుకు సైతం నోటీసులు జారీ
- ఈనెల 27న విచారణకు హాజరు కావాలని ఆదేశాలు



హైదరాబాద్‌లో మరోసారి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దాడులు నిర్వహించారు. గురువారం ఒకేసారి 13 మంది హవాలా ఆపరేటర్ల ఇళ్లలో సోదాలు జరిపారు. ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దాడుల అనంతరం పలువురు ఆపరేటర్లను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): హవాలా లావాదేవీలు పెద్ద మొత్తంలో జరుగుతున్నట్లు గుర్తించారు. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో హవాలా డబ్బు స్వాధీనం చేసుకున్నారు. చిత్రపురి కాలనీలో రూ.75 లక్షల నగదుతో పాటు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఇటీవల ఈడీ అధికారులు దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఒక రియల్ ఏస్టేట్ యాడ్‌కు

మిగతా 2 లో

## పాక్ జాతీయులకు వీసా సేవలను నిలిపివేయాలి

- ఈ మేరకు నిర్ణయించిన భారత్
- ఈ నెల 27 నుండి రద్దు కానున్న సేవలు
- వైద్య వీసాలు ఈ నెల 29 వరకు మాత్రమే చెల్లుబాటు




.. వివరాలు 2లో




02

## సీఐడీ ఆధీనంలోకి వెళ్లనున్న బెట్టింగ్ యాప్స్ కేసులు

బెట్టింగ్ యాప్స్ విషయంలో సర్కార్ కీలక నిర్ణయం.. కేసుల విచారణను సీఐడీకి బదిలీ చేయనున్న ప్రభుత్వం




## మెట్రో రైలు ఎండీకి హైకోర్టు నోటీసులు

బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ వివరాలతో కౌంటర్ దాఖలుకు ఆదేశాలు

.. వివరాలు 2లో

## కాశ్మీర్‌లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు

ఢిల్లీ తెలంగాణ భవన్ అధికారులు, కేంద్ర ఏజెన్సీలతో సంప్రదింపులు : మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో ఈ నెల 22న ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరపగా 26 మంది మృతి చెందారు. ఈ దాడి అనంతరం జమ్మూ, కశ్మీర్ ప్రాంతంలో హై అలర్ట్ ప్రకటించారు. దీంతో అక్కడకు పర్యటనకు వెళ్లిన వారు అక్కడే చిక్కుకున్నారు. ముఖ్యంగా మంచు విపరీతంగా కురుస్తుండటంతో



మిగతా 2 లో



## ఉగ్రవాద దాడి నేపథ్యంలో ముగిసిన అఖిలపక్ష సమావేశం


మరణించిన అమాయకులకు నివాళులు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశం న్యూఢిల్లీలో ముగిసింది. పార్లమెంట్ భవన సముదాయంలో ఈ సమావేశం జరిగింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత

మిగతా 2 లో

## కంచ గచ్చిబౌలి భూమిపై కీలక పరిణామం

జీవోను రద్దు కు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం



హైదరాబాద్, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై హెచ్‌సీయూ, తెలంగాణ సర్కార్‌కు మధ్య వివాదం తారా స్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇటీవలే కంచ

మిగతా 2 లో



## వరంగల్‌లో లొంగిపోయిన 14 మంది మావోయిస్టులు

- ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం
- 2నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం
- ఈ ఏడాది 250 మంది సరెండర్
- ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ప్రకటన

.. వివరాలు 2లో


# తెలంగాణ ప్రభుత్వం అలర్ట్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఇంటెలిజెన్స్ హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా సెక్యూరిటీని అలర్ట్ చేసింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీసు వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తున్నారు. భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి కంటెస్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్ గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయనున్నారు పోలీసులు.

కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేసిన సందర్భంగా డీజీపీ జితేందర్ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. హైదరాబాద్‌లో ఇప్పటికే టెర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటర్ ఇంటెలిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక ప్రాంతాల్లో పటిష్టమైన నిఘా పెట్టినట్టు తెలుస్తోంది. సైబరాబాద్ కమిషనరేట్ పరిసర ప్రాంతాలను గురువారం రాత్రి నుంచే తమ ఆధీనంలోకి తీసుకోనున్నారు. హైటెక్ సిటీ సహా విదేశీయులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. పాతబస్తీ సహా అనుమానిత ప్రాంతాల్లో పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టనున్నారు పోలీసులు.

## పాక్ జాతీయులకు వీసా సేవలను నిలిపివేయాలి


Media Center
Decision regarding Visas of Pakistani nationals
April 24, 2025
New Delhi

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో పాకిస్తాన్ జాతీయులకు వీసా సేవలను తక్షణమే నిలిపివేయాలని భారతదేశం నిర్ణయించింది. పాకిస్తాన్ జాతీయులకు భారతదేశం జారీ చేసిన అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు కూడా ఈ నెల 27 నుండి రద్దు చేయబడతాయి. అంతేకాకుండా, పొరుగు దేశ పౌరులకు జారీ చేసిన వైద్య వీసాలు ఈ నెల 29 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. భారతదేశంలో ప్రస్తుతం ఉన్న అన్ని పాకిస్తాన్ జాతీయులు వీసాల కోసం నిర్ణయించిన గడువుకు ముందే దేశం విడిచి వెళ్లాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పాకిస్తాన్‌కు ప్రయాణించకుండా ఉండాలని భారతీయ పౌరులకు కూడా సూచించింది మరియు ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉన్న భారతీయులు కూడా వీలైనంత త్వరగా భారతదేశానికి తిరిగి రావాలని కోరారు.

## కాశ్మీర్‌లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

కొద్ది రోజుల క్రితం క్లౌడ్ బరస్ట్ కారణంగా ప్రధాన మార్గాలు కొట్టుకుపోవడంతో పర్యటకులు అక్కడే చిక్కుకుని పోయారు. అయితే తాజా పరిస్థితులతో వేలాది మంది టూరిస్టులు తమ పర్యటనలు రద్దు చేసుకొని అక్కడినుంచి వెళ్లిపోయేందుకు సిద్ధం అయ్యారు. అయితే రవాణా వ్యవస్థ అందుబాటులోకి రాకపోవడంతో వారంతా బిక్కుబిక్కుమంటూ రోజులు వెళ్లదీస్తున్నారు. కశ్మీర్‌లో చిక్కుకున్న వారిలో తెలంగాణ ప్రజలు కూడా ఉండటంతో అప్రమత్తమైన ప్రభుత్వం హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేసింది. వారిని స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు చేపడుతున్నామని ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఇందుకోసం ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులు, కేంద్ర ఏజెన్సీలతో నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారని తెలిపారు. అలగే జమ్ము కశ్మీర్‌లో ప్రయాణించిన పర్యాటకుల వివరాలు వెంటనే అందించాలని అన్ని టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ ఏజెంట్లకు మంత్రి జూపల్లి ఆదేశాలు జారీ చేశారు. అలాగే కశ్మీర్ పర్యటనకు వెళ్లిన వారి కుటుంబ సభ్యులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నెంబర్లకి కాల్ చేసి సహాయం తీసుకొవాలని మంత్రి కోరారు. ప్రభుత్వం ఏర్పాటు హెల్ప్ లైన్ నంబర్లు - 9440816071, 9010659333, 040 - 23450368

## కంచ గచ్చిబౌలి భూమిపై కీలక పరిణామం

మొదటి పేజీ తరువాయి

గచ్చిబౌలి భూములను టీజీఐఐసీకి కేటాయింపు, టీజీఐఐసీకి కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలని కోరుతూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. అదేవిధంగా ఆ భూములను జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కోరుతూ వట ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థతో పాటు మరో ముగ్గురు రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఇవాళ ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి కేసు సుప్రీం కోర్టులో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఆయా పిటిషన్లపై విచారణను వేసవి సెలవుల తర్వాత వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తి పేర్కొన్నారు.

## దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ పోలీస్ శాఖ




హైదరాబాద్, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ పోలీసుశాఖను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డెప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పోలీసు అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కలిసి ఇండియా జస్టిస్ రిపోర్ట్‌లోని అంశాలను వివరించారు.

## భారత్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): భారత్ సమ్మిట్ 2025 ఏర్పాట్లను ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథ్ తదితరులతో కలిసి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పర్యవేక్షించారు. భారత్ సమ్మిట్‌కు 100 దేశాలకు పైబడిన ప్రభుత్వ అధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలతో కలిపి మొత్తంగా 450 మంది ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు అయినా అహింసా, సత్యం, న్యాయం ప్రజాస్వామ్యం వంటి అంశాలపై చర్చ జరుగనుంది. రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ దేశాలకు చెందిన ప్రతినిధులను వివిధ అంశాలపై రెండు రోజులపాటు చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించింది. తెలంగాణను ప్రపంచానికి రోల్ మోడల్‌గా చూపడానికి భారత్ సమ్మిట్ ఉపయోగపడుతుందని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## సీఐడీ ఆధీనంలోకి వెళ్లనున్న బెట్టింగ్ యాప్స్ కేసులు




తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసుల విషయంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. కేసుల విచారణను సీఐడీకి బదిలీ చేయనుంది. ఇక సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కేసులన్నీ సీఐడీ అధినంలోకి వెళ్లనున్నాయి. అయితే, బెట్టింగ్ యాప్స్ నిర్వాహకుల్లో చాలా మంది విదేశీయులే ఉన్నారని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఇక పొరుగు దేశం చైనాకు చెందిన కంపెనీలు కూడా అందులో ఇన్వాల్వ్ అయి ఉన్నాయి. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు రూ.వేల కోట్లను దేశం దాటించినట్లుగా తెలుస్తోంది. యాప్స్‌ను ప్రమోట్ చేసే సెలబ్రిటీలు, ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లకు హవాలా మార్గాల్లో రెమ్యూనరేషన్ చెల్లించారనే ఆరోపణలు కూ వెళు వెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్ బెట్టింగ్స్ యాప్స్‌పై సమగ్ర విచారణను అత్యున్నత దర్యాప్తు సంస్థ అయిన సీఐడీ కి అప్పగించనుంది. కాగా, బెట్టింగ్ యాప్స్ కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలన సృష్టిస్తోంది. మియాపూర్‌కు చెందిన ఫణీంద్ర శర్మ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెట్టింగ్స్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన టాలీవుడ్ నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లతో కలిపి మొత్తం 25 మందిపై మియాపూర్, పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నెం.393/2025 కింద 318 (4) 112, రెడ్ విత్ 49 బీఎన్ ఎస్ 3, 3(ఏ) 4, టీఎస్ జీఏ,66-డి ఐటీఏ 2000-2008 సెక్షన్లతో కేసులు బుక్ చేశారు. అదేవిధంగా విచారణకు రావాలంటూ నోటీసులు కూడా జారీ చేశారు. నోటీసులు అందుకున్న వాళ్లలో దగ్గుబాటి రాణా, ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందర రాజన్, వాసంతి కృష్ణన్, శోభశెట్టి, అమృత చౌదరి, నాయని పావని, నేహ పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణుప్రియ, హర్షసాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతు చౌదరి, బండారు శేషాయనీ సుప్రీత ఉన్నారు.

### సిట్ ఏర్పాటు

బెట్టింగ్ యాప్స్‌పై విచారణకు ప్రభుత్వం ఇప్పటికే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేసింది. సీఐడీ చీఫ్ పర్యవేక్షణలో సిట్ పని చేసేలా డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఐజీ ఎం.రమేశ్ నేతృత్వంలోని సిట్ బృందంలో ఇంటెలిజెన్స్ ఎస్పీ సింధు శర్మ, సీఐడీ ఎస్పీ వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీ చంద్రకాంత్, సీఐడీ డీఎస్పీ శంకర్ సభ్యులుగా ఉన్నారు. సిట్ భవిష్యత్ అవసరాల మేరకు ఈవోడబ్ల్యూ, న్యాయ, ఫోరెన్సిక్ నిపుణులు, ఇతర విభాగాల నుంచి సహాయ సహకారాలు పొందేలా ఉత్తర్వుల్లో వెసులుబాటు కల్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా నమోదైన ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులను సిట్ విచారిస్తుంది. ప్రస్తుతం అమలవుతున్న చట్టాలను అమలు చేయించడం, బెట్టింగ్ యాప్స్‌ను నిర్మూలించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి 3 నెలల్లో నివేదికను అందజేయనుంది.

### వెబ్‌సైట్లు బ్లాక్.. బ్యాంక్ ఖాతాలు సీజ్

ఆన్‌లైన్ మనీ గేమింగ్ ప్లాట్ ఫామ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హెచ్చరించింది. ఆన్ లైన్ గేమింగ్ నిర్వహిస్తున్న 357 వెబ్ సైట్లు, యూఆర్ఎల్ లను బ్లాక్ చేసింది. గేమింగ్ సంస్థలకు చెందిన 2,400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసి గత వారం రూ. 126 కోట్లను ఫ్రీజ్ చేసింది. ఆన్ లైన్ గేమింగ్, బెట్టింగ్ లో పాల్గొన్న సుమారు 700 ఆఫ్ షోర్ సంస్థలపైనా ప్రస్తుతం డీజీజీఐ నిఘా ఉంచనుంది. అంతేకాకుండా విదేశాల్లో ఈ తరహా సంస్థలు నిర్వహిస్తున్న పలువురు భారతీయులకు చెందిన 166 ఖాతాలను బ్లాక్ చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.


## హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు

మొదటి పేజీ తరువాయి



సంబంధించిన కేసులో సినీ నటుడు మహేశ్ బాబుకు సైతం నోటీసులు జారీ చేశారు. ఈనెల 27వ తేదీన విచారణకు హాజరు కావాలని ఈడీ అధికారులు మహేశ్ బాబును ఆదేశించారు. అంతేకాదు హైదరాబాద్ కేంద్రస్థానంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న అన్ని గ్రూపులపై ఈడీ అధికారులు ఫోకస్ పెట్టారు. ఇటీవల సాయిసూర్య డెవలపర్స్ ఆఫీసుల్లో కూడా సోదాలు నిర్వహించారు.

## తుది దశ విచారణ మొదలు పెట్టిన పీసీ ఘోష్ కమిషన్




మొదటి పేజీ తరువాయి

కమిషన్ ఎన్‌డీఎస్ఏ ఫైనల్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు తది నివేదిక కోసం ఎన్డీఎస్ఏకు మరోసారి లేఖ రాసింది. ఆ నివేదిక మరో మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి ఫైనల్ రిపోర్టును అందజేయనుంది.

### కీలక దశకు విచారణ

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమాలపై విచారణ కోసం 2024 మార్చి 12న జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. వివిధ కారణాలతో విచారణ ఆలస్యం అవుతుండటంతో ఇప్పటికే పలుసార్లు కమిషన్ గడవును పొడిగించగా ఈ నెలాఖరుతో గడవు ముగియనుంది. ఈనేపథ్యంలో మరోసారి ప్రభుత్వం కమిషన్ గడవు పొడిగించనున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. ఈ దశలో మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రులు హరీశ్ రావు, ఈటల రాజేందర్‌ను కమిషన్ క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నట్లు తెలుస్తోంది.

## మెట్రో రైలు ఎండీకి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మెట్రో రైలు ఎండీకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. కాగా, మెట్రో రైల్లో బెట్టింగ్ ఆప్ ప్రమోషన్లను సవాల్ చేస్తూ అడ్వకేట్ నాగూర్ బాబు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చట్ట విరుద్ధంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తోన్న హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్ బోర్డ్ డైరెక్టర్స్‌పై సీబీఐ ఎంక్వయిరీకి ఆదేశించాలని కోరారు. రోజుకి దాదాపు 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో నిబంధనలకు విరుద్ధంగా అధికారులు ఎలా ప్రమోషన్‌కి అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణలో గేమింగ్ యాక్ట్ 2017 అమల్లో ఉందని చట్టాన్ని ధిక్కరించి HMRL లేదా దాని అనుబంధ సంస్థలు ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేయడానికి ఎన్ని కోట్ల ముడుపులు తీసుకున్నారో ఈడీ దర్యాప్తు చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతి వాదులకు నోటీసులు జారీ చేసింది. అనంతరం కేసు విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## వరంగల్‌లో లొంగిపోయిన 14 మంది మావోయిస్టులు

వరంగల్, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. గురువారం 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం అని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

## ఉగ్రవాద దాడి నేపథ్యంలో ముగిసిన అఖిలపక్ష సమావేశం

మొదటి పేజీ తరువాయి

వహించారు. హెూం మంత్రి అమిత్ షా, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, డిఎంకెకు చెందిన తిరుచ్చి శివ, ఎన్‌సిపి నాయకుడు ప్రఫుల్ పటేల్, ఎన్‌సిపి-ఎస్‌పికి చెందిన సుప్రియా సూలే, ఎస్పీకి చెందిన రామ్ గోపాల్ యాదవ్, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన సంజయ్ సింగ్, ఆర్‌జెడికి చెందిన ప్రేమ్‌చంద్ గుప్తా, వైఎస్‌ఆర్‌సిపికి చెందిన పివి మిథున్ రెడ్డి, టిఎంసికి చెందిన సుదీప్ బందోపాధ్యాయ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో పహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన అమాయకులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాన్ని పరామర్శించిన బడే నాగజ్యోతి





ములుగు, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): నర్సంపేట ఏరియా హాస్పిటల్ లో కొత్తగూడెం మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన జంగా ఎల్లయ్య- రజితల కుమార్తె జంగా నవ్య, జంగా సంపత్-ఎలంద్రల కుమార్తె జంగా మౌనిక, అదే విధంగా గువ్వ ప్రేమేష్, నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి పరామర్శించి వారి కుటుంబాలను బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ఓదార్చినారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొమ్మన బోయిన వేణు, ODCMS వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం సరస్వతి పుష్కర పనుల ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కర పనులకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని పర్యవేక్షణ చేయలేక పోతే జిల్లా విడిచి వెళ్లాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి పనులు పర్యవేక్షణకు ఒక్కో జిల్లా అధికారికి పర్యవేక్షణ అధికారులుగా నియమించామని, ప్రతి రోజు పనులు పర్యవేక్షణ చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ రహిత పుష్కరాలు చేయడం మన లక్ష్యమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.
అవగాహనకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యర్థాలు నిర్వహణకు ఇన్సినినేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో సరస్వతి పుష్కరాలపై రివ్యూ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి ఐడిఓసి నందు అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సరస్వతి పుష్కరాల గురించి మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ తో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగినది పుష్కరాల యందు అవసరమైనటువంటి డాక్టర్స్ గురించి స్టాఫ్ గురించి క్యాంపు ల గురించి డిస్కస్ చేయడం జరిగినది Dmho డాక్టర్ మధు-సూదన్ మాట్లాడుతూ మెయిన్ క్యాంప్ కాళేశ్వరం నందు ఆర్థోపెడిక్ డాక్టర్, అనేస్తీసియా డాక్టర్,జనరల్ మెడిసిన్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్ కావాలని తెలియజేయడం జరిగింది. జిల్లా ఆస్పత్రి నుండి సూపరింటెంట్ డాక్టర్ నవీన్ మాట్లాడుతూ స్పెషలిస్ట్ డాక్టర్లు తమ వద్ద తక్కువగా ఉన్నారని హాస్పిటల్ నిర్వహణకు వారి సేవలు చాలా అవసరమని, పుష్కరాల నిర్వహణకు వేరే డిస్ట్రిక్ట్ నుండి స్పెషల్ డాక్టర్స్ ని తీసుకోవాలని సూచించారు. 25 -4 -25 అంతర్జాతీయ మలేరియా దినోత్సవం సందర్భముగా ర్యాలీ,వారి వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని DMHO తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు, మెడికల ఆఫీసర్లు, సంబంధిత ఉద్యోగులు పాల్గొనడం జరిగినది.

# పరామర్శించిన పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ



పరకాల, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణానికి చెందిన ప్రముఖ శ్రీశైలం రైస్ మిల్ వ్యాపారవేత్త రామిని శ్రీశైలం నిన్నటి దినమున అనారోగ్యంతో మరణించగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు శ్రీనివాస్, బొచ్చు సాల్మన్, రేండ్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమస్యలపై పరిశోధనతో పరిష్కార మార్గాలను చూపాలి

- పరిశోధనకు అన్వేషించని అంశాలు అవసరం
- ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్.వి.శోభ
- హెచ్ఓడి ప్రొఫెసర్. పెద్దమళ్ళ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో 4వ రోజు కార్యక్రమం
- 4వ రోజు విజయవంతమైన రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం






హనుమకొండ కేయు, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం ప్రభుత్వపాలన మరియు మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల రీసెర్చ్ మెథడాలజీ కార్యక్రమం విభాగాధిపతి ప్రొఫెసర్ పెదమళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాలుగో రోజు జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్.వి.శోభ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక శాస్త్ర పరిశోధనలో సమస్యలు, సవాళ్లు అనే అంశంపై మాట్లాడుతూ ప్రాచీన కాలంలో భారత దేశంలో నలంద, తక్షశిల లాంటి విశ్వ విద్యాలయాలలో నాటి నుంచి సామాజిక శాస్త్ర పరిశోధనలు జరుగుతున్నాయని, పరిశోధకులు సామాజిక రుగ్మతలపై సామాజిక సమస్యలపై పరిశోధన చేసి పరిష్కార మార్గాలను చూపాలని, దానికనుగుణంగా ప్రభుత్వాలు పరిశోధకులకు ఆర్థిక చేయూతను అందించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మరో ప్రభుత్వ పాలన విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. పింగళి. నరసింహారావు %-%సామాజిక శాస్త్ర పరిశోధన వెనుకబాటుకు గల కారణాలు - సమకాలిక అధ్యయనం అనే అంశంపై మాట్లాడుతూ పరిశోధకులు నిబద్ధతతో పనిచేయాలని నిరంతరం మార్పుకు లోను అవుతున్న మానవ ప్రవృత్తిని అధ్యయనం చేయడం ప్రకృతి, భౌతిక శాస్త్రాల కంటే కూడా చాలా కష్టతరమైనదని అందుకుగాను పరిశోధకుడు నిరంతరం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది అని దానికి ప్రభుత్వాలు కూడా తగు ఆర్థిక సహకారం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్ డా. ఆకుతోట శ్రీనివాసులు, డా. చీకటి శ్రీను,డా.బుర్రి ఉమాశంకర్, డా.బండి శ్రీనివాస్ పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలి

**పరిశోధన క్వాంటిటేటివ్ కన్నా క్వాలిటేటివ్ గానే ఉండాలి**
**పరిశోధనకు అన్వేషించని అంశాలు అవసరం**
**ప్రభుత్వ పాలనా విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్. వి. శోభ**



భారతదేశంలో సామాజిక శాస్త్ర పరిశోధనలో సమస్యలు, సవాళ్లు అనే అంశాన్ని పరిశీలిస్తే.. ప్రాచీన కాలంలో భారత దేశంలో నలంద, తక్షశిల లాంటి విశ్వ విద్యాలయాలలో నాటి నుంచి సామాజిక శాస్త్ర పరిశోధనలు జరుగుతున్నాయని, పరిశోధకులు సామాజిక రుగ్మతలపై సామాజిక సమస్యలపై పరిశోధన చేసి పరిష్కార మార్గాలను చూపాలని, దానికనుగుణంగా ప్రభుత్వాలు పరిశోధకులకు ఆర్థిక చేయూతను అందించాలి.

**సమాజానికి ఉపయోగపడే పరిశోధన అంటే..?**

- సమాజంలోని సమస్యలను పరిష్కరించడానికి లేదా జీవితాలను మెరుగుపరచడానికి దోహదపడే పరిశోధన.
- కేవలం జ్ఞానాన్ని పొందడం కాకుండా, ఆ జ్ఞానాన్ని ఆచరణాత్మక ప్రయోజనాల కోసం ఉపయోగించడం.
- ప్రజల ఆరోగ్యం, విద్య, పర్యావరణం, ఆర్థిక వ్యవస్థ, సాంకేతికత మొదలైన వివిధ రంగాలలో సానుకూల మార్పులు తీసుకురావడం.

**సమాజానికి ఉపయోగపడే పరిశోధన ఎందుకు అవసరం..?**

**ప్రస్తుత సమస్యలకు పరిష్కారం:**

- పేదరికం, కాలుష్యం, వ్యాధులు, నిరక్షరాస్యత వంటి అనేక సమస్యలతో సమాజం పోరాడుతోంది. పరిశోధన ద్వారానే మనం వాటికి సమర్థవంతమైన పరిష్కారాలను కనుగొనగలము.
- **జీవన ప్రమాణాల మెరుగుదల:** కొత్త సాంకేతికతలు, వైద్య విధానాలు, వ్యవసాయ పద్ధతులు మొదలైన వాటిని అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన నాణ్యతను పెంచవచ్చు.
- **సుస్థిర అభివృద్ధి:** పర్యావరణాన్ని పరిరక్షిస్తూ, భవిష్యత్ తరాల అవసరాలను తీరుస్తూ అభివృద్ధిని సాధించడానికి పరిశోధన కీలకం.



- **వనరుల సద్వినియోగం:** పరిమిత వనరులను ఎలా సమర్థవంతంగా ఉపయోగించాలో పరిశోధన ద్వారా తెలుసుకోవచ్చు.
- **విధానాల రూపకల్పన:** ప్రభుత్వాలు మరియు ఇతర సంస్థలు ప్రజల కోసం మంచి విధానాలను రూపొందించడానికి పరిశోధన ఫలితాలు ఉపయోగపడతాయి.

**సమాజానికి ఉపయోగపడే పరిశోధన ఎలా చేయాలి..?**

- **సమస్యల గుర్తింపు:** సమాజంలో ఉన్న ముఖ్యమైన సమస్యలను గుర్తించడం మరియు వాటిని పరిశోధన అంశాలుగా ఎంచుకోవడం. స్థానిక అవసరాలను మరియు ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవడం ముఖ్యం.

**భాగస్వామ్య విధానం:**

- పరిశోధన ప్రక్రియలో ప్రజలను, ప్రభుత్వ సంస్థలను, స్వచ్ఛంద సంస్థలను మరియు ఇతర సంబంధిత వర్గాలను భాగస్వాములను చేయడం. వారి అనుభవాలు మరియు దృక్కోణాలు పరిశోధనకు విలువను జోడిస్తాయి.
- **అంతర్ డిసిప్లినరీ విధానం:** ఒకే సమస్యను వివిధ కోణాల్లో అధ్యయనం చేయడానికి వేర్వేరు రంగాల నిపుణులతో కలిసి పనిచేయడం.
- **ఆచరణాత్మక ఫలితాలపై దృష్టి:** పరిశోధన యొక్క ఫలితాలు కేవలం సిద్ధాంతాలకు పరిమితం కాకుండా, వాటిని ఆచరణలో ఎలా పెట్టగలమో ఆలోచించడం.
- **విస్తరణ మరియు అమలు:** పరిశోధన ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మరియు వాటిని అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవడం. ప్రభుత్వాలు, NGOలు మరియు ఇతర సంస్థలతో కలిసి పనిచేయడం ముఖ్యం.
- **నైతిక బాధ్యత:** పరిశోధన చేసేటప్పుడు నైతిక విలువలను పాటించడం మరియు పరిశోధన వల్ల ఎవరికీ హాని కలగకుండా చూడటం.
- **మూల్యాంకనం మరియు అభిప్రాయ సేకరణ:** పరిశోధన యొక్క ప్రభావాన్ని క్రమం తప్పకుండా మూల్యాంకనం చేయడం మరియు ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించడం. ఇది పరిశోధనను మరింత మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

**ముఖ్య సందేశం:** సమాజానికి ఉపయోగపడే పరిశోధన అనేది కేవలం ఒక లక్ష్యం మాత్రమే కాదు, అది మనందరి బాధ్యత. పరిశోధకులుగా మనం సమాజంలోని సమస్యలపై దృష్టి సారించాలి, ప్రజలతో కలిసి పనిచేయాలి మరియు మన జ్ఞానాన్ని వారి జీవితాలను మెరుగుపరచడానికి ఉపయోగించాలి. మీరు కూడా సమాజానికి ఉపయోగపడే పరిశోధన చేయడానికి ఆసక్తి చూపుతున్నందుకు అభినందనలు.


**గుణాత్మక పరిశోధన యొక్క కొన్ని ముఖ్యమైన లక్ష్యాలు:**

- ఒక నిర్దిష్ట సామాజిక దృగ్విషయం యొక్క అర్థాన్ని మరియు అనుభవాన్ని అన్వేషించడం.
- ప్రజలు తమ ప్రపంచాన్ని ఎలా అర్థం చేసుకుంటారో మరియు ఎలా సంకర్షణ చెందుతారో తెలుసుకోవడం.
- సంక్లిష్ట సామాజిక ప్రక్రియలు మరియు నమూనాలను గుర్తించడం.
- కొత్త సిద్ధాంతాలు లేదా దృక్కోణాలను అభివృద్ధి చేయడం.
- గుణాత్మక పరిశోధన పద్ధతులు:
- ఇంటర్వ్యూలు: వ్యక్తులతో ముఖాముఖి లేదా టెలిఫోన్ ద్వారా సంభాషణలు నిర్వహించడం.
- గుంపు చర్చలు: ఒక నిర్దిష్ట అంశంపై చిన్న సమూహంతో చర్చలు నిర్వహించడం.
- క్షేత్ర పరిశీలన: ఒక నిర్దిష్ట సామాజిక సమూహం లేదా సంస్కృతిలో పాల్గొని వారి ప్రవర్తనను గమనించడం.

**కేస్ స్టడీస్: ఒక నిర్దిష్ట వ్యక్తి, సమూహం లేదా సంఘటనను లోతుగా అధ్యయనం చేయడం. డాక్యుమెంట్ అనాలిసిస్: ఇప్పటికే ఉన్న పత్రాలు, రికార్డులు లేదా ఇతర మీడియాను విశ్లేషించడం. కాబట్టి, సామాజిక శాస్త్రంలో గుణాత్మక పరిశోధన మానవ ప్రవర్తన మరియు సామాజిక దృగ్విషయాల గురించి సమగ్రమైన మరియు లోతైన అవగాహనను అందించడంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది.**

# ప్రవేట్ హాస్పిటల్స్ యజమాన్యంతో డిఎం అండ్ హెచ్ఓ మీటింగ్





ములుగు జిల్లా, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రవేట్ హాస్పిటల్స్ యజమాన్యంతో మీటింగ్ నిర్వహించారు. ప్రవేట్ హాస్పిటల్ యజమాన్యంతో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ .గోపాలరావు మాట్లాడుతూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం, నియమ నిబంధనలు పాటించాలని, హాస్పటల్ యందు ధరల పట్టికలు, సేవలందించే డాక్టర్ల పేర్లను డిస్ప్లే చేయాలని, బయో- మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికెట్, ఫైర్ సర్టిఫికెట్ ఉండాలని, లేనియెడల, ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్- 2010 ప్రకారం హాస్పిటల్స్ పై చర్య తీసుకోబడుతాయని, నిబంధనలు పాటించని ప్రవేట్ హాస్పిటల్ కు 10.000(పది వేల రూపాయలు) నుండి 5,00,000 (ఐదు లక్షల) వరకు జరిమానా విధించబడతాయని తెలిపారు. పి .సి. పి. యన్. డి.(%గ్రాజ-రాచీణు% ) ఆక్ట్ ప్రకారం లింగ నిర్ధారణ చేయకూడదని తెలిపారు. ఏవైతే ప్రైవేట్ హాస్పిటల్స్ లింగ నిర్ధారణ చేసినట్లు నిర్ధారణ అయితే వారిపై ఆక్ట్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల ప్రైవేట్ నర్సింగ్ హెూమ్స్ లో చేసిన వైద్య సేవలను , హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టంలో 5వ తారీకు లోపల నమోదు చేయాలని ఎస్. ఓ సరూప రాణి గారు ప్రైవేట్ హాస్పిటల్ యజమాన్యానికి హెచ్. ఎం. ఐ .ఎస్ పోర్టల్ గురించి ట్రైనింగ్ ఇచ్చినారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా, డెంగు పరీక్షలు చేసినప్పుడు పాజిటివ్ కేసెస్ నిర్ధారణమైనప్పుడు జిల్లా కార్యాలయానికి సమాచారాన్ని అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ తల్లి ఆరోగ్యం మరియు పోషణాధికారి డాక్టర్. శ్రీకాంత్, జిల్లా ప్రోగ్రాం శిశు ఆరోగ్యం మరియు వ్యాధి నిరోధక టీకాల నియంత్రణ అధికారి డాక్టర్. రణ-ధీర్ ,డెమో. సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్. పూర్ణ సంపత్ రావు, ఎస్. ఓ స్వరూప రాణి ,మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, డి ఈ ఓ నిఖిల్ మరియు ప్రైవేటు హాస్పిటల్స్ యజమాన్యం పాల్గొన్నారు.

# నూనె గింజల సాగును ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లాలో నూనె గింజల సాగును ప్రోత్సహించి సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం నూనె గింజల మిషన్ జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025 -26 ఆర్థిక సంవత్సరంలో నూనె గింజలు అయినటువంటి వేరుశనగ, సన్ఫ్లవర్, నువ్వులు తదితర సాగుపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో నూనె గింజల సాగు విస్తీర్ణం పెంచి అధిక దిగుబడులు సాధించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చందేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూనె గింజల సాగును పెంచడం ద్వారా రైతుల ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. నూనె గింజల సాగును ఇతర పంటల సాగుతో మార్పిడి చేయటం ద్వారా భూమి సారవంతం చేయవచ్చు దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇతర పంటలతో పోలిస్తే నూనె గింజల సాగులో నీరు, ఎరువులు వాడటం తక్కువ మోతాదులో ఉంటుంద ని దీని ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చు అన్నారు. నూనె గింజల సాగు వ్యయం తక్కువ ఉ ండటంతో పాటు, చీడ పీడల బెడద తక్కువగా ఉంటుందని కాబట్టి నూనె గింజల సాగు అన్నదాతలకు అన్ని విధాలుగా లాభదాయకమని, పంటల మార్పిడి కింద అందరూ ఈ పంటలు సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమాసం వేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి కిషోర్ బాబు, కెవికె శాస్త్రవేత్త నారాయణమ్మ,లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన రజితను అభినందించిన

### డాక్టర్.జి.ఆదిత్య రెడ్డి ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్)



వనపర్తి జిల్లా ఏప్రిల్ 24..తీన్మార్ న్యూస్ వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రంలో, కుమ్మరి తిరుపతయ్య బిడ్డ రజిత ఇంటర్మీడియట్ ఫలితాల్లో 800 మార్కులతో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా ఏఐసీసీ నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొపెషనల్స్) డాక్టర్ జిల్లెలఆదిత్య రెడ్డి, గురువారం రోజు కాంగ్రెస్ కార్యకర్త తిరుపతయ్య స్వగృహానికి వెళ్లి ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన రజితను శాలువాతో సన్మానించి భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి, ఉద్యోగం సాధించాలని వారు దీవించారు. పై చదువులకు ఎలాంటి అవసరం ఉన్న అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. యువత ఉన్నత విద్యలను అభ్యశించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు సూచించారు. కుటుంబ సభ్యులు పార్టీ నాయకులు గ్రామస్తులు జిల్లెల ఆదిత్య రెడ్డి కి ధన్యవాదాలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్ , ఏఐపిసి జిల్లా ఉపాధ్యక్షులు నాగర్జున, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్లస్వామి, మండల ఉపాధ్యక్షుడు అశోక్ రెడ్డి, మండల సోషల్ మీడియా సొప్పరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మూ కాశ్మీర్లో పర్యటకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### కుప్పిరెడ్డి వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత



పెద్దమందడి. ఏప్రిల్ 24 తీన్మార్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్ లోని, పహల్గాం యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి చంపడాన్ని పెద్దమందడి మండల కాంగ్రెస్ సీనియర్ నేత కుప్పిరెడ్డి వెంకట్రామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యటకులపై జరిగిన ఉ గ్రదాడిని నిరసిస్తూ, భారతదేశంలో కొన్ని రాజకీయ పార్టీలు, మత సంస్థలు ఉగ్రవాద సంస్థలకు అండగా నిలుస్తూ, ఆశ్రయం కల్పిస్తూ ఉన్నాయని, ఇప్పటికైనా వారు ఉ గ్రవాదులకు సహాయం అందించడం ఆశ్రయం కల్పించడం మానుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో వారికి కూడా, వాళ్ల చేతిలో ఏదో ఒక రోజు గట్టిగా బుద్ధి చెప్తారని, అదేవిధంగా పాకిస్తానీ కూడా ధీటైన సమాధానం ఇస్తుందని "ఈట్ క జవాబు-పత్తర్ పే దేంగే" నినాదాన్ని చూపెడతారని అన్నారు. పాకిస్తాన్ ఇప్పటికైనా తన బుద్ధి మార్చుకోవాలని, లేదంటే సరైన సమాధానం ఏదో ఒక రోజు చెప్పవలసి వస్తుందని జోస్యం చెప్పారు. చనిపోయిన వారి మృతులకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను అని విచారణ వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జమ్ము కాశ్మీర్లో పర్యటించడానికి వెళ్లిన యాత్రికులపై ఉగ్రవాదులు కాల్చి చంపిన ఘటన హేయమైన చర్య అని, మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు ఇలాంటి చర్యలను ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. మిలటరీ దుస్తుల్లో ఉగ్రవాదులు వచ్చారని కథనాలు వెలువడుతున్నాయని, మొత్తం ఘటనపై సమగ్ర విచారణ చెయ్యడం ద్వారా వాస్తవాలు ప్రజల ముందు పెట్టాలని అన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించడం ద్వారా, కాశ్మీర్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కోరారు. కాశ్మీర్ ప్రజలంతా ఉగ్రవాద దాడులకు నిరసనగా బంద్ ప్రకటించి, పాటించడం మంచి పరిణయం అని అన్నారు. కాశ్మీర్ ఉగ్రవాద దాడిని ఆసరాగా చేసుకొని, దేశంలో మత విద్వేషాలను సృష్టించే శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని .. ఉగ్రవాద చర్యను ఖండించడంతోపాటు మృతుల కుటుంబాలకు అందరం అండగా నిలవాలని పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కుప్పిరెడ్డి వెంకట్రామిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

### కమలాపూర్ మండలం దేశ రాజు పల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

హనుమకొండ జిల్లా, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు నాణ్యతతో త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న పలువురు లబ్ధిదారులను నిర్మాణ వివరాలను, ఇప్పటివరకు అయిన వ్యయం, పేమెంట్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణానికి సంబంధించి దశలవారీగా బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో ఇల్లును మంచిగా నిర్మించుకోవాలన్నారు. ఇంటి నిర్మాణానికి నాణ్యమైన మెటీరియల్ ను వినియోగించుకోవాలన్నారు. వర్షాకాలం నాటికి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా స్థిర నివాసం ఏర్పడుతున్నందుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఝాన్సీ రాణి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, ఎంపీడీవో గుండె బాబు, తదితరులతోపాటు స్థానికులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ సభను విజయవంతం చేయండి

### మల్లక్ సురేష్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెలటూర్



పెద్దమందడి. ఏప్రిల్ 24 తీన్మార్ న్యూస్ : వరంగల్ లో ఈనెల 27న(ఆదివారం) ఎల్కతుర్తి లో జరిగే, బిఆర్ఎస్ రజతోత్సవ సభను పండుగల నిర్వహించబోతున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని మల్లక్ సురేష్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వరంగల్ సభ ముఖ్య ఉద్దేశం, 24 సంవత్సరాల క్రితం స్థాపించిన బిఆర్ఎస్, 24 వసంతాలు పూర్తిచేసుకుని, 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు, ప్రతి ఇంటి నుండి ఒకరు తప్పకుండా వచ్చి సంఘీభావం తెలపాలని అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఆదేశాలను పాటిస్తూ, నియోజకవర్గంలోని మండలాల వారీగా, జన సమీకరణ కోసం, విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని, ప్రజాభిప్రాయ సేకరణలో గులాబీ పార్టీ, గ్రామ, మండల, నియోజకవర్గ జిల్లా కమిటీ బాధ్యతలు తీసుకున్నాయి. బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాలైన విద్యార్థి య- ువజన, కార్మిక మహిళా సంఘాలకు, కూడా బాధ్యతలు అప్పజెప్పమని అన్నారు. వనపర్తి నియోజకవర్గం నుండి అన్ని గ్రామాల, మండలాల వారిగా పార్టీ శ్రేణులు 20 వేలకు మించి తరలివెళ్లెల చర్యలు చేపట్టాలని అన్నారు. పార్టీలో ఉన్నప్పుడు మనకు తగిన గుర్తింపు వస్తుందని, అప్పుడే పదవులు వస్తాయి అని, పదవి అనేది అలంకారం కాదు. పదవి ఉన్నా లేకున్నా, ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేసే నిజమైన నాయకుడుగా చిరస్థాయిగా ఉండాలన్నారు. అప్పటికి..ఇప్పటికి ఉన్న తేడాలను కూడా వివరించాలని నిర్ణయించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ప్రతి రైతుకు రైతు భరోసా, తో పాటు, రైతు బీమా పథకం కూడా అమలు చేశామని గుర్తు చేశారు. పెళ్లి కాని ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండేవని, వికలాంగులకు రూ, 4016, వితంతువులు వృద్ధులు, ఒంటరి మహిళలకు రూ, 2016 చొప్పున, పెన్షన్లు ఇవ్వడం జరిగిందని, వీటిని పెంచి ఇస్తామని, ఎన్నికల్లో ప్రజలకు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కెసిఆర్ పాలనకు, ఇప్పటి పాలనకు, ఉ న్నటువంటి వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించి ఏప్రిల్ 27న జరిగే రజితోత్సవ సభకు జన సమీకరణ చేయ్యాలని మల్లక్ సురేష్ కుమార్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెలటూరు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## దుకాణాదారులు వాణిజ్య లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్

జనగామ జిల్లా, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): గురువారం, జనగామ మున్సిపాలిటీ పరిధిలోని పలు దుకాణాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కొత్తగా నిర్మించిన మహేంద్ర షో రూం ను పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే షో రూం కొలతలు తీయించి, సిబ్బందికి సూచనలు చేశారు. దుకాణాల యజమానులు వాణిజ్య లైసెన్స్ (అనుజ్ఞాపత్రం) ను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. అదే విధంగా పాత వాణిజ్య లైసెన్స్ లను కూడా పునరుద్ధరించుకోవాలని తెలిపారు. అదే విధంగా పురపాలక పరిధిలో నివాసానికి అనుకూలంగా లేని, శిథిలావస్థలో గల ఇళ్లకు పన్ను వస్తున్నటువంటి ఇళ్లను గుర్తించి, క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఫ్లిప్ కార్ట్ సంస్థలో జాబ్స్

మహబూబాబాద్ జిల్లా, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): జిల్లా ఉపాధి కార్యాలయ, మహబూబాబాద్ ఆధ్వర్యంలో ఫ్లిప్ కార్ట్ సంస్థ నందు మహబూబాబాద్ జిల్లాలో డెలివరీ బాయ్స్ గా పనిచేయుటకు పదవ తరగతి, ఆ పైన విద్యార్హత కల్గిన పురుష అభ్యర్ధులకు ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 26.04.2025 న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం , మహబూబాబాద్ లో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు డ్రైవింగ్ లైసెన్స్, బైక్, స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. అర్హత ఆసక్తి కల్గిన వారు తేది: 26.04.2025 న జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెం.25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము, కురవి రోడ్ , మహబూబాబాద్ అడ్రస్ నందు జరుగు జాబ్ మేళాకు అన్ని విద్యార్హతల సర్టిఫికెట్ల తో పాటు డ్రైవింగ్ లైసెన్స్ ఆధార్ కార్డు పాన్ కార్డ్ బ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు. మరిన్ని వివరాలకు హెచ్.ఆర్ మేనేజర్ బి. జ్ఞాన కీర్తి ఫోన్ నెం. 8374054911 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చున్నారు.

## మండలంలో పర్యటించిన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు

### చిన్నారిని ఆశీర్వదించిన శ్రీను బాబు







కాటారం, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): మహదేవ్ పూర్ మండలం అంబట్ పల్లి గ్రామానికి చెందిన దామెరకుంట శ్రీకాంత్ సునీతల కుమార్తె మేధా శ్రీ కర్ణదేవిక కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని దుద్దుల శీను బాబు పాల్గొన్నారు. బాధిత కుటుంబలని పరామర్శించిన శ్రీను బాబు, గురువారం మహా ముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామానికి చెందిన గుండాల పోసక్క ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన దుద్దిళ్ళ శ్రీను బాబు, నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీను బాబు, ఈ రోజు మహా ముత్తారం మండలం బోర్ల గూడెం గ్రామంలో రక్షిత - రవికుమార్ ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన దుద్దిల్ల శ్రీను బాబు, నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీను బాబు, ఈ రోజు మహా ముత్తారం మండలం వజినపల్లి గ్రామంలో శ్యామల - ఐలయ్య ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన దుద్దిల్ల శ్రీను బాబు, ఈ కార్యక్రమాలలో మహాముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, పి. సి. సి మెంబెర్ బెల్లంకొండ కిష్టయ్య, యూత్ అధ్యక్షులు జాటోత్ వంశీరాజ్, మహిళా అధ్యక్షురాలు ధరంసోత్ సుజాత, రాష్ట్ర నాయకులు ఇనుగొండ వెంకట్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గంట దేవేందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు రంగు రవీందర్, పురుషోత్తం శ్రీనివాస్,మాలోత్ నవరామ్, లింగమల్ల రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు మారపాక రాజేంద్రప్రసాద్, హాట్కాకర్ రాకేష్, వేముల మధుకర్, మాడెం ప్రసాద్, జాటోత్ పవన్ లింగమల దుర్గయ్య మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ జిల్లా, ఏప్రిల్ 24 (తీన్మార్ న్యూస్): యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్లో గురువారం ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు.

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే చెల్లింపులు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 184 కొనుగోలు కేంద్రాలకు గాను 179 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 22 వేల 624 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం వేరు విడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, డిసిఎస్ఓ కిష్టయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ పర్యటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

### సి.పెంటన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దమందడి



పెద్దమందడి ఏప్రిల్ 24 తీన్మార్ న్యూస్ : జమ్ము కాశ్మీర్ పహాల్గామ్ యాత్రికులపై ఉగ్రవాదుల దాడి లో మరణించిన వారికి నివాళులు అర్పించిన పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సి. పెంటన్న యాదవ్. జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్ లో జరిగినా ఉగ్రవాదుల దాడిని ఖండించినారు. ఈ సందర్భంగా ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి నివాళులర్పిస్తూ బాధిత కుటుంబాలను క్షత గాత్రులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. జమ్మూ కాశ్మీర్లో పుల్వామా తర్వాత, మరోసారి ఉగ్రవాద దాడులు హేమమైన చర్యగా భావిస్తున్నామని కేవలం పురుషులే లక్ష్యంగా దాడి జరిగినట్లు సామాజిక మాధ్యమాల ద్వారా తెలుస్తుంది. పార్టీల కతీతంగా భారతదేశం అంతా ఏకతాటికి రావలసిన సమయం ఇది ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలి. మృతుల్లో హైదరాబాదు చెందినటు వంటి అధికారి కూడా ఉన్నట్లు సమాచారం. మీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు



# ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులరిస్టులు మాట్లాడరేం

### రాహుల్ విదేశాలకు వెళ్లినప్పుడల్లా ఏదో అలజడి

### మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శలు

**సిద్దిపేట,ఏప్రిల్24 :** జమ్మూ కశ్మీర్‌లోని పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్‌గామ్‌లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉగ్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్‌లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. తమిళనాడు సిఎం స్టాలిన్, కమలహాసన్, ప్రకాశ్‌రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటు-ందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్‌లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్‌మెంట్‌కి ముస్లింలను దూరంగా ఉంచేది ఏంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

# నేటినుంచి భారత్ సమ్మిట్

### ఘనంగా నిర్వహిస్తామన్న భట్టి



**హైదరాబాద్,ఏప్రిల్24 :** భాగ్యనగరంలో భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. నేటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు- తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టు-బడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు- చెప్పారు. ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం అని మంత్రి తెలిపారు.

# కేసీఆర్ సభ అంటే జనం వస్తారు

### వరంగల్ వజ్రోత్సవ సభలపై దానం



**హైదరాబాద్,ఏప్రిల్ 24 :** బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ మహాసభపై రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ మహాసభ విజయవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సభకు ప్రజలు భారీగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ఏమి మాట్లాడతారన్న విషయం పై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఇకపోతే, కంచ గచ్చిబౌలి భూముల వివాదం రాజకీయంగా హాట్ టాపిక్ అయింది. ఈ వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ చేసిన రీటీ-÷-వట్ పట్ల దానం నాగేందర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమె రీటీ-÷-వట్ చేసిన విషయాల్లో తప్పేమీ లేదని, ఆమె అక్కడి వాస్తవ పరిస్థితినే ప్రజలతో పంచుకున్నారని అన్నారు. ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశించి ఆమె ఏమి అనలేదని, ఆమెపై విమర్శలు అనవసరమని ఆయన స్పష్టం చేస్తూ సంఘీభావం తెలిపారు.

# పదేళ్ల బీఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

### గ్రామ స్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేసాం

### ఉద్యమ కలను సాకారం చేసిన కేసీఆర్

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్24 : తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు-న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు-గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు- దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷-లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు- మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ-ఆర్ నేటి దుస్థితిని వివరించారు.

చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి

పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.



# బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

### భూభారతితో పారదర్శక విధానం

### దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం

### అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం

**సిద్దిపేట,ఏప్రిల్ 24 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు.

భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

# ఇజ్రాయిల్‌పై హమాస్ దాడి లాంటిదే

### లాడెన్‌కు పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్‌కు తేడాలి

### కాశ్మీర్ పహల్గాం దాడిని పోల్చిన పెంటగాన్ మాజీ అధికారి

**వాషింగ్టన్,ఏప్రిల్ 24 :** పహల్గామ్ ఉగ్ర దాడిని అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన మారణహోమంతో అమెరికా పెంటగాన్ మాజీ అధికారి మైఖేల్ రూబిన్ పోల్చారు. ఆనాడు ఇజ్రాయెల్ ప్రతీకారం తీర్చుకుందని.. అలాగే పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. ఐఎస్ఐతో సహా దాని ఉగ్రవాద మౌలిక సదుపాయాలను నాశనం చేయాలని సూచించారు. పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ రెచ్చగొట్టడం వల్లే పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిందని తెలిపారు. దివంగత ఒసామా బిన్ లాడెన్‌కు అసిమ్ మనీర్‌కు పెద్ద తేడా లేదన్నారు. లాడెన్ గృహలో దాక్కుంటే.. అసిమ్ రాజగృహంలో ఉంటున్నాడని చెప్పారు. ఇద్దరికీ పెద్ద తేడా లేదని పేర్కొన్నారు. అక్టోబర్ 7న యూదులకు వ్యతిరేకంగా దాడి చేశారని.. ఇప్పుడు పహల్గామ్‌లో హిందువులకు వ్యతిరేకంగా దాడి చేశారని రూబిన్ గుర్తుచేశారు. అప్పటికీ.. ఇప్పటికీ పెద్ద తేడా లేదని.. ఇజ్రాయెల్‌పై జరిగినట్లుగానే.. భారత్‌పై జరిగిందని పేర్కొన్నారు. హమాస్‌పై ఐడీఎఫ్ దళాలు ఎలా దాడి శాయో.. ఇప్పుడే అదే మాదిరిగా భారత్ కూడా చేయాల్సిందేనన్నారు. ఐఎస్ఐను పూర్తిగా భారత్ నాశనం చేయాలని కోరారు. హహల్గామ్‌లో మంగళవారం జరిగిన మారణహోమంలో మొత్తం 28 మంది చనిపోగా.. 60 మందికి పైగా గాయపడ్డారు. మృతదేహాలను అధికారులు స్వస్థలాలకు తరలించారు. ఉగ్రవాదులు ఆర్మీ దుస్తుల్లో రావడంతో పర్యాటకులు గుర్తించలేకపోయారు. దీంతోనే భారీ నష్టం జరిగిపోయింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన భీకర ఉగ్రదాడి ఘటన ను భారత్ సహా యావత్ ప్రపంచం తీవ్రంగా ఖండిస్తోంది. అప్పుడు అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనలో ఉన్నప్పుడు కశ్మీర్‌లో ఇలాంటి దాడే జరిగింది. మళ్లీ ఇప్పుడు అగ్రరాజ్య ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్‌లో పర్యటిస్తుండగా పహల్గాంలో ముష్కరులు నరమేధానికి పాల్పడ్డారు. ఈ దాడిపై పాక్ స్పందిస్తూ తమకు సంబంధం లేదని, స్థానికులే ఈ ఘోరానికి పాల్పడ్డారని నిందిస్తోంది. ఇలాంటి నాటకాలు ఎన్ని ఆడినా.. ఆ దేశ వక్ర బుద్ధి ఎలాంటిదో అందరికీ తెలుసు. పహల్గాం దాడికి మనం చేయాల్సింది ఒక్కటే..! పాక్ ను ఉగ్రవాద ప్రేరేపిత దేశంగా, మునీర్‌ను ఉగ్రవాదిగా ప్రకటించాలని మైఖేల్ రూబిన్ అన్నారు. పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ రెచ్చగొట్టే ప్రసంగం తర్వాతే ఈ దాడి జరగడంతో వేళ్లన్నీ ఆయనవైపే చూపిస్తున్నాయి. అసీం మునీర్‌కు.. భారత్‌పై తీవ్రమైన ద్వేషంతో ఉంటాడన్న పేరుంది. ఆయన ప్రకటనలూ ఉగ్ర దాడికి పురిగొల్పేలానే ఉంటాయి.

# చంచల్‌గూడా జైలుకు అఘోరీ శ్రీనివాస్

**హైదరాబాద్,ఏప్రిల్ 24 :** అఘోరీ శ్రీనివాస్‌ను మహిళా జైలుకు తరలించారు. ఉమెన్ ట్రాన్స్ జెండర్ కావడంతో చంచల్ గూడ మహిళా జైలుకు పోలీసులు తరలించారు. యూపీలో అరెస్ట్ చేసిన అఘోరని బుదశారం హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అఘోరీ ప్రస్తుతం చంచల్ గూడ మహిళా జైలులో ఉన్నారు. మరో వైపు వర్షిణిని భరోసా సెంటర్‌కు తరలించినట్లు సమాచారం. రిమాండ్ నేపథ్యంలో అఘోరి శ్రీనివాస్‌ను ముందుగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన పోలీసులు, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఆయనను ట్రాన్స్ జెండర్ ఫీమేల్‌గా గుర్తించారు. దాంతో కంది సబ్ జైలు అధికారులు జైలులోకి ప్రవేశానికి నిరాకరించారు. దానితో పోలీసులు శ్రీనివాస్‌ను మరోసారి వైద్య పరీక్షల కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య నివేదిక ఆధారంగా ఆయనను ఏ జైలుకు తరలించాలన్న దానిపై అధికారులు నిర్ణయం తీసుకున్నారు. చంచల్ గూడ మహిళా జైలుకు తరలించారు.



# పాక్ గగనతలం మూసివేత

## ప్రత్యామ్నాయా మార్గాల్లో విమాన ప్రయాణాలు




**న్యూఢిల్లీ,ఏప్రిల్ 24 :** భారత్‌- పాక్ మధ్య నెలకొన్న ద్వైపాక్షిక ఉద్రిక్తతల నేపథ్యంలో టాటా గ్రూపునకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా కీలక ప్రకటన చేసింది. భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు- ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రత్యామ్నాయ మార్గంలో విమానాలు నడపనున్నట్లు వెల్లడించింది. దీంతో ఆ మేర ప్రయాణ సమయం పెరగనుంది. భారత్‌కు చెందిన విమానాలకు పాకిస్థాన్ తన గగనతలం నుంచి ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. దీంతో ఉత్తర అమెరికా, యూకే, యూరప్, పశ్చిమాసియా దేశాల నుంచి వచ్చే,వెళ్లే విమానాలు ప్రత్యామ్నాయ సుదూరపు మార్గంలో ప్రయాణిస్తాయి. ప్రయాణికులకు కలిగిన ఈ అసౌకర్యానికి మేం చింతిస్తున్నాం. గగనతలం మూసివేత మా చేతిలో లేని వ్యవహారం.

ఏదేమైనా ఎయిరిండియా ప్రయాణికులు, సిబ్బంది భద్రత మాకు ముఖ్యం'అని ఎయిరిండియా ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది. పాకిస్థాన్ ఎయిర్‌స్పేస్ మూసివేతతో తాము నడిపే కొన్ని అంతర్జాతీయ విమానాలపై ప్రభావం పడుతోందని ఇండిగో సంస్థ పేర్కొంది. వీలైనంత తొందరగా గమ్యస్థానాలకు చేర్చడంలో తమ సిబ్బంది ప్రయత్నిస్తారని తెలిపింది. ఒకవేళ మీరు ప్రయాణించబోయే విమానంపైనా దీని ప్రభావం ఉంటే స్టేటస్ చెక్ చేసి తమ వెబ్‌సైట్ ద్వారా రీ బుకింగ్ లేదా రిఫండ్‌ను పొందొచ్చని ప్రయాణికులకు సూచిస్తూ 'ఎక్స్' వేదికగా ట్రావెల్ అడ్వైజరీని జారీ చేసింది.

## హైదరాబాద్‌లో విదేశీయుల తిష్ట

### వీసా గడువు ముగిసినా ఇక్కడే మకాం

### మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్



**హైదరాబాద్,ఏప్రిల్ 24 :** హైదరాబాద్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్‌-ఎస్ ప్రభాకర్ సూచించారు. వీసా గడువు తీరిన చాలా మంది బంగ్లా, పాక్ దేశస్థులు హైదరాబాద్‌లో ఉన్నారన్నారు. వీరందరిని వెంటనే వెనక్కి పంపి వేయాలని డిమాండ్ చేశారు. వీరి ఏరివేతకు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. హైదరాబాద్ లో స్లీపర్ సెల్స్ ఉన్నారని గతంలో చాలా సందర్భాల్లో రుజువైందని.. స్లీపర్ సెల్స్ కు హైదరాబాద్ ఎంపీ మద్దతు ఉందని ఆరోపించారు. దీంతో పాటు- బీఆర్‌ఎస్ ఉత్సవాలపై కూడా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడారు. 'బీఆర్‌ఎస్ ఏం సాధించిందని ఉత్సవాలు జరుపుతున్నారు?యువరాజుకి పట్టం కట్టేందుకు ఉత్సవాలు చేస్తున్నారా? బీర్‌ఆర్‌ఎస్ రూలింగ్ లోనే కాదు... ప్రతిపక్షంలో కూడా ఫెయిలైన పార్టీ. బీఆర్‌ఎస్ కు సేనాధిపతి తిరుగుబాటు- తప్పదు. మిషన్ కోసం ఏర్పాటు- చేసిన పార్టీ కమిషన్‌లు తీసుకుంది. నాలుగు కోట్ల మంది కొరకు పార్టీ అని ఒక్క కుటు-ంబానికే పరిమితం చేశారు. బీఆర్‌ఎస్‌కు ఉత్సవాలు జరుపుకునే అర్హత లేదని మండిపడ్డారు.

## హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాడ్స్

### పిల్ దాఖలు..వచ్చే వారానికి వాయిదా




**హైదరాబాద్,ఏప్రిల్24 :** మెట్రో రైలు లో బెట్టింగ్ ప్రమోషన్ పై హైకోర్టు విచారణ చేపట్టింది. మెట్రో రైల్లో బెట్టింగ్ ఆప్ ప్రమోషన్‌పై హైకోర్టులో పిల్ దాఖలైంది. అడ్వకేట్ నాగూర్ బాబు ఈ పిల్ దాఖలు చేశారు. హైదరాబాద్ మెట్రో రైలు లిమి-టె-డ్ బోర్డ్ డైరెక్టర్స్ పై సీబీఐ ఎంక్వయిరీ వెయ్యాలని అందులో పేర్కొన్నారు. రోజుకి 5 లక్షల మంది ప్రయాణించే మెట్రో రైలులో ఐఏఎస్, ఐపీఎస్ లు బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ గా ఎలా ప్రమోషన్ అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. హెచ్‌ఎంఆర్‌ఎల్ లేదా అనుబంధ సంస్థలు ఇల్లిగల్ బెట్టింగ్ అప్ ప్రమోట్ చేయడానికి ఎన్నికోట్ల ముడుపులు తీసుకొన్నారో ఈడీ దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు.. తెలంగాణ గేమింగ్ అమండమెంట్ యాక్ట్ 2017, అమల్లో ఉందని పిటిషనర్ కోర్టుకు తెలిపారు.. పిటిషన్‌పై విచారించి హైకోర్టు మెట్రో రైలు ఎండీకి నోటీ-సులు జారీ చేసింది.. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతి వాదులకు హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

## నాగారం భూదాన్ భూములపై పిటిషన్

**హైదరాబాద్,ఏప్రిల్ 24 :** మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూమ-ల్లో అక్రమాలు జరిగాయని మహేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.భూదాన్ భూముల్లో అక్రమాలపై ప్రభుత్వం, భూదాన్ బోర్డుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయించాలని కోరారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ భాస్కర్‌రెడ్డి.. వివాదాస్పద భూమిపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దని ఆదేశించారు. దర్యాప్తు నిర్వహిస్తే వాస్తవాలు బయటికొస్తాయన్నారు. ఈ మేరకు ప్రభుత్వం, సీబీఐ, ఈడీతోపాటు- ప్రతివాదులకు నోటీ-సులు జారీ చేశారు. విచారణను జూన్ 26కు వాయిదా వేశారు. పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతివాదులుగా ప్రభుత్వంతోపాటు- పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, వారి భార్యలు, పిల్లలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది.

## పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట

### సుబేదారి పిఎస్ కేసులో అరెస్ట్ చేయొద్దని ఆదేశం



**హైదరాబాద్,ఏప్రిల్24 :** పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది.. సుబేదారి పీఎస్‌లో నమోదైన కేసులో అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. సోమవారం వరకు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశించింది. దర్యాప్తు కొనసాగించొచ్చని, పోలీసులకు సహకరించాలని కౌశిక్ రెడ్డికి సూచించింది.. క్వారీ యజమాని మనోజ్‌ను 50లక్షల ఇవ్వాలంటూ బెదిరించాడని కౌశిక్‌పై కేసు నమోదైన విషయం తెలిసిందే. మనోజ్ భార్య ఉమాదేవి ఫిర్యాదు మేరకు సుబేదారి పీఎస్‌లో కేసు నమోదైంది. కేసును కొట్టేయాలంటూ పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షియల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు.. 27న ఎల్కతుర్తిలో బీఆర్‌ఎస్ రజతోత్సవ వేడుకలు ఉన్నాయని న్యాయవాది కోర్టుకు తెలిపారు.. కమలాపూరం మండలం వంగపల్లిలో క్వారీ నిర్వహిస్తున్న మనోజ్.. 2023 అక్టోబర్25న 25లక్షల రూపాయలు కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించినట్లు- వాంగ్మూలం ఉంది కదా అని పీపీని హైకోర్టు ప్రశ్నించింది.. బెదిరించడంతో రూ. 25లక్షలను కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించాడని పీపీ స్పష్టం చేశారు. ఇప్పుడు రూ. 50లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు- పేర్కొన్నారు. 2023లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని పీపీని హైకోర్టు ప్రశ్నించింది. కౌశిక్ రెడ్డిని తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశిస్తూ 28వ తేదీకి విచారణ వాయిదా వేసింది.

## ఎన్‌డిఎ కూటమిలో చేరేందుకు కెటిఆర్ తహతహ

### జనతా గ్యారేజీలో హీరో కొడుకే విలన్

### అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఏప్రిల్24 :** ఎన్డీఏ కూటమికి దగ్గరయ్యేందుకు కేటీఆర్ ప్రయత్నాలు మొదలు పెట్టారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకి మాజీమంత్రి కేటీఆర్ వల వేస్తున్నారని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ డైరెక్షన్‌లోనే కేటీఆర్ చంద్రబాబు గురించి పాజిటివ్‌గా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ, ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురువారం గాంధీభవన్‌లో అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడారు. కనీసం కేసీఆర్ కుటు-ంబం నుంచి కాకుండా వేరే వెలమనైనా బీఆర్‌ఎస్ అధ్యక్షుడిని చేయగలరా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కి దమ్ముంటే పార్టీ అధ్యక్ష పదవి తీసుకొని బీఆర్‌ఎస్ పార్టీని అధికారంలోకి తేవాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ సవాల్ విసిరారు. అధ్యక్ష పదవి చేపట్టిన రెండు సంవత్సరాలకే కాంగ్రెస్ పార్టీని రేవంత్‌రెడ్డి అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ పార్టీకి జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎవరని ప్రశ్నల వర్షం కురిపించారు. కేటీ-ఆర్ వర్కింగ్ ప్రెసిడెంటో, నాన్ వర్కింగ్ ప్రెసిడెంటో ఆయనకే తెలియాలని ఎద్దేవా చేశారు. 25 సంవత్సరాలు బీఆర్‌ఎస్ పార్టీకా.. టీ-ఆర్‌ఎస్ పార్టీకా అని నిలదీశారు. తెలంగాణలో టీ-ఆర్‌ఎస్ పార్టీ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ పుట్టి రెండేళ్లు అయిందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ చెప్పారు. జనతా గ్యారేజ్ సినిమాలో ఓనర్ కొడుకు విలన్ అయ్యారని.. బీఆర్‌ఎస్ పార్టీ జనతా గ్యారేజ్ అయితే పార్టీ ఓనర్ కొడుకు కేటీఆర్ విలనా అని సెటైర్లు గుప్పించారు. కమలం పువ్వు కాడికి గులాబీ పువ్వును అంటగడుతున్నారని విమర్శించారు. చంద్రబాబు తాము వేర్వేరు కాదని కేటీఆర్ ఇప్పుడు ఎందుకు అంటు-న్నారని ప్రశ్నించారు. చంద్రబాబుకి తమకు సారూప్యత ఉందని కేటీ-ఆర్ చెప్పడం లేదా అని నిలదీశారు. హెచ్‌సీయూ భూముల విషయంలో బీఆర్‌ఎస్ హ్యాండిల్స్ నుంచి ఫొటోలు ఎందుకు డిలీట్ చేస్తున్నారో చెప్పాలని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు

**హైదరాబాద్,ఏప్రిల్ 24 :** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఏకకాలంలో ఏకంగా 13 మంది హవాలా ఆపరేటర్లపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పలువురుని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, గతంలోనూ దేశవ్యాప్తంగా హవాలా వ్యాపారులపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ, జైపూర్, బెంగాల్, కోల్‌కతాలోనూ దాడులు చేశారు. తనిఖీల్లో భారీ మొత్తంలో హవాలా డబ్బుని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.



## మోడీకి ఇజ్రాయిల్ ప్రధాని ఫోన్

### కాశ్మీర్ ఘటనపై సంపూర్ణ మద్దతు

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 24 :** ప్రధాని నరేంద్రమోడీకి, ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ ఫోన్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఇరువురు నేతలు చర్చించుకున్నట్లు- విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గురువారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దాడికి పాల్పడిన టె-ర్రరిస్టుల్ని, వారి మద్దతుదారుల్ని న్యాయం ముందు నిలబెట్టాలనే భారతదేశ దృఢ సంకల్పానికి ఇజ్రాయిల్ మద్దతుగా నిలిచింది. జోర్డాన్ రాజు అబ్దుల్లా -2 కూడా ప్రధాని మోడీకి ఫోన్ చేసినట్లు- విదేశాంగ శాఖ తెలిపింది. ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ, భారత దేశానికి మద్దతుగా ఉంటామని చెప్పారు. బుధవారం, భారతదేశంలోని ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజార్ పహల్గామ్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదంపై పోరాటంలో సాంకేతికత, పద్ధతి మరియు నిఘా వంటి రంగాలలో భారతదేశానికి నిరంతర సహకారం ఉంటు-ందని ఆయన హామీ ఇచ్చారు. అంతకుముందు, ఈ రోజు తెల్లవారుజామున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌కి ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి జీన్ నోయెల్ బారోట్ ఫోన్ చేసి, సంఘీభావం ప్రకటించారు.

## నేడు కాశ్మీర్‌కు ఆర్మీ చీఫ్



**శ్రీనగర్ న్యూఢిల్లీ,ఏప్రిల్ 24 : :** ఇండియన్ ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం జమ్ము కశ్మీర్‌కు వెళుతున్నారు. పహల్గాంలో ఉగ్రమూకల దాడి తర్వాత శ్రీనగర్‌లో భద్రతా పరిస్థితులను స్వయంగా సమీక్షించాలని ఆయన నిర్ణయించుకున్నారు. అంతేకాదు.. భారత్ కౌంటర్ ఆపరేషన్స్‌పై సీనియర్ మిలటరీ కమాండర్లతో ఆయన చర్చించనున్నారు. ఎల్‌ఓసీ దగ్గర తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై కూడా ఆయన చర్చిస్తారు. పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన నరమేధం ఘటన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పర్యాటకులే లక్ష్యంగా జమ్మూకాశ్మీర్‌లో టెర్రరిస్టులు తెగబడ్డారు. ఆర్మీ యూనిఫాంలో వచ్చి, మతం అడిగి మరీ కాల్పులు జరిపారు. దొరికిన వాళ్లను దొరికినట్లు- పిట్టలను కాల్చినట్లు- కాల్చి చంపేశారు.

## తెలంగాణలో ముదురుతున్న ఎండలు

### సాధారణం కంటే పెరగనున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,ఏప్రిల్ 24 :** తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది. ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## కాశ్మీర్‌లో పర్యాటకంపై తీవ్ర దెబ్బ

### ఉగ్రదాడితో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారులు

**శ్రీనగర్,ఏప్రిల్24 :** పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉగ్రవాదుల దాడి అక్కడి పర్యాటక పరిశ్రమను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది. టూరిజమే ప్రధాన ఆదాయ వనరుగా బతుకుతున్న స్థానికులు తమ జీనాధారాన్ని కోల్పోవాల్సి వచ్చింది. పర్యాటకులు రాక చిరు వ్యాపారులు, ఉపాధి లేక దుకాణాలు, హోటళ్లలో పనిచేసే చిరుద్యోగులు తాము బతికేదెలా అని ఆందోళన చెందుతున్నారు. పహల్గాంలో పర్యాటక పరిశ్రమే స్థానికులకు బతుకుదెరువు. అక్కడి స్థానికుల్లో వివిధ దుకాణాల ద్వారా పర్యాటకులకు అవసరమైన వస్తువులను విక్రయిస్తూ కొందరు, హోటల్‌లు, రెస్టారెంట్‌ల ద్వారా పర్యాటకులకు భోజనం, బస సౌకర్యాలు కల్పిస్తూ మరి కొందరు జీవిస్తున్నారు. వారి దగ్గర వివిధ పనులు చేస్తూ పలువురు కూలీలు, కార్మికులు ఉపాధి పొందుతున్నారు. ఉగ్రవాదుల దాడితో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. పర్యాటకులంతా పహల్గాం నుంచి తిరిగి వెళ్లిపోయారు. పలువురు స్థానికులు కూడా సురక్షిత ప్రాంతాలకు తిరిగి వెళ్లారు. దాంతో అక్కడి దుకాణాలు, హోటళ్లు మూతపడ్డాయి. దాంతో పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము బతికేదెలా అని వారు ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితి తమకు గతంలో ఎన్నడూ ఎదురుకాలేదని అవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా, గత మంగళవారం మధ్యాహ్నం ఐదుగురు ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా నరమేధం సృష్టించారు. విహారయాత్రకు వచ్చిన మహిళలు, పిల్లలను విడిచిపెట్టి పురుషులను కాల్చిచంపారు. అనంతరం తాపీగా అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ కాల్పుల్లో మొత్తం 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపింది. దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది.




## అంపైర్ల తప్పిదంతోనే కిషన్ ఔట్..

ఉప్పల్ మైదానం వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ చేతిలో ఏడు వికెట్ల తేడాతో సన్ రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. వారం వ్యవధిలో రెండోసారి ముంబైపై సన్ ఓడిపోయింది. ఈ రెండుసార్లు బ్యాటింగ్ వైఫల్యంతోనే ఆరెంజ్ ఆర్మీ ఓటమి మూటగట్టుకుంది. ఇక ఈ మ్యాచ్ లో ఇషాన్ కిషాన్ ఔట్ పై చెలరేగిన వివాదం క్రికెట్ ప్రేమికులను అలజడికి గురి చేస్తోంది. ముఖ్యంగా ఇన్నింగ్స్ మూడో ఓవర్ ను దీపక్ చాహర్ బౌలింగ్ చేయగా,, లెగ్ స్టంప్ కు కాస్త ఆవలగా వచ్చిన బంతిని కిషన్ వేటాడగా, అది నేరుగా కీపర్ చేతుల్లో పడింది. అయితే దీనిపై అటు వికెట్ కీపర్ ర్యాన్ రికెల్టన్ గానీ, ఇటు బౌలర్ చాహర్ కానీ అప్పీల్ చేయలేదు. అయితే కిషన్ మాత్రం క్రీజును వీడి డగౌట్ కు వెళ్లిపోయాడు. దీంతో అంపైర్ ఔట్ గా ప్రకటించాల్సి వచ్చింది. నిజానికి అక్కడే ట్విస్ట్ నెలకొని ఉంది. నిజానికి ఔట్ కాకుండానే కిషన్ మైదానం వీడి వెళ్లడంపై అంతా ఆశ్చర్యానికి లోనయ్యారు. ముఖ్యంగా సన్ టీమ్ మేనేజ్మెంట్ కు నోటమాట రాలేదు. రీప్లేలో బంతి అటు బ్యాట్ కు గానీ, ఇటు ప్యాడ్ కు గానీ తగల్లేదని తేలింది. అయితే ఎడ్జ్ కానీ బంతికి క్రీజు నుంచి ఇషాన్ ఎందుకు వెళ్లాడోనని ఎవరికీ అంతు పట్టని మిస్టరీగా తేలింది. ఇక ఈ మ్యాచ్ లో ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ వికెట్ కోల్పోయిన దశలో ఉన్న సన్.. ఔట్ కాకుండానే, బాధ్యతారాహిత్యంగా పెవిలియన్ కి వెళ్లిన కిషన్ నిర్లక్ష్యంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అతడిని వెంటనే టీమ్ నుంచి సాగనంపాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తొలి మ్యాచ్ లో సెంచరీ చేయడం తప్పించి, ఆ తర్వాత ఆడిన మ్యాచ్ ల్లో కిషన్ ఘోరంగా విఫలమయ్యాడు. దీంతో సన్ కు వరుస పరజాయాలు ఎదురవుతున్నాయి. జరిగిన సంఘటన వెనక అంపైర్ల తప్పిదం ఉన్నట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రూల్ బుక్ పరిశీలిస్తే, అంపైర్లు సమయానుకూలంగా ప్రవర్తించలేదని తెలుస్తోంది. పొరపాటుగా బ్యాటర్ ను ఔట్ గా ప్రకటించి అతను పెవిలియన్ కు వెళ్లిపోతే, అందులో అంపైర్ జోక్యం చేసుకుని వెనక్కి పిలిపించే అధికారం వాళ్లకి ఉంటుందని సమాచారం. గతవారం ఇదే జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో రికెల్టన్ ఔటయి పెవిలియన్ కు వెళ్లిపోతే, థర్డ్ అంపైర్ జోక్యం చేసుకుని, అతడిని వెనక్కి పిలిచిన సంఘటన ఉంది. అదే చొరవ ఇషాన్ విషయంలోనూ ప్రదర్శిస్తే బాగుండేది కదా అని ఆరెంజ్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. ఇరువురి విషయంలో ఒక్కలా వ్యవహరించలేదని, ఇది సబబు కాదని పేర్కొంటున్నారు. ఏదేమైనా అటు ఇషాన్, ఇటు అంపైర్ల తప్పిదంతో సన్ రైజర్స్ మూల్యం చెల్లించుకుంది. బ్యాటింగ్ పిచ్ పై చాలెంజింగ్ స్కోరును చేయడంలో విఫలమై, టోర్నీలో ఆరో ఓటమిని మూటగట్టుకుంది. దీంతో ప్లే ఆఫ్స్ అవకాశాలను క్లిష్టం చేసుకుంది. ఇప్పటి నుంచి ఆడబోయే ఆరు మ్యాచ్ ల్లో నెగ్గితేనే నాకౌట్ కు అర్హత సాధిస్తుంది. లేకపోతే, అంతే సంగతులని ఫ్యాన్స్ విమర్శిస్తున్నారు.

## చంపేస్తామంటూ గౌతమ్ గంభీర్‌కు వార్నింగ్



టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు 'ఐసిస్ కశ్మీర్' నుంచి లైఫ్ థ్రెట్ మెయిల్ వచ్చింది. నిన్ను చంపేస్తామంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఈ పేరుతో మెయిల్ పంపించారు. దీనిపై గంభీర్ బుధవారం పోలీసులను ఆశ్రయించారు. ఢిల్లీ పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసి తన కుటుంబానికి భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పహల్గాం టెర్రరిస్ట్ దాడిని గౌతమ్ గంభీర్ తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన వారికి ప్రగాఢ సంతాపం తెలిపి, భారతదేశం ఈ దారుణమైన చర్యకు ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు. గౌతమ్ గంభీర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో మృతుల కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు చెప్పుకొచ్చారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారంతా ఇంతకింత అనుభవించాల్సి ఉంటుందని భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటుందని రాశారు. ఏప్రిల్ 22న పహల్గాంలో పెద్ద ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో 25 మంది భారతీయులు, ఒక నేపాలీ పౌరుడు మరణించారు. ఈ దాడికి లష్కర్-ఎ-తైయబా ప్రాక్సీ విభాగం ది రెసిస్టెన్స్ ఫ్రంట్ (టీఆర్ఎఫ్) బాధ్యత వహించింది. అయితే, పాకిస్థాన పాత్ర బహిర్గతమైన తరువాత కూడా ఈ ఉగ్రవాద దాడిలో తనకు ఎలాంటి పాత్ర లేదని చెబుతోంది. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఈ దాడిలో తమకు ఎలాంటి పాత్ర లేదని అన్నారు. జమ్మూ-కశ్మీర్ పోలీసులు, భద్రతా దళాలు ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా వేట కొనసాగిస్తున్నారు. విచారణ కోసం వందలాది మందిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగింది. పాకిస్థాన్‌పై కఠిన చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. ఇది జరిగిన కొన్ని గంటల తరువాత, పాకిస్తాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం నేడు అనగా ఏప్రిల్ 24న జరుగుతోంది. ఈ ప్రకటనను పాకిస్తాన్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ% లో పోస్టు చేశారు, ఇందులో జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ఆయన తెలిపారు. ఆయన ఇల్లా రాశారు, "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా నేడు సాయంత్రం ఏప్రిల్ 24 గురువారం ఉదయం జాతీయ భద్రతా సమావేశం ఏర్పాటు చేశారు."

# చిన్నస్వామిలో ఆర్‌సీబీ తొలి విజయం

### ఉత్కంఠ పోరులో రాజస్థాన్‌కు మరో పరాభవం

### కోహ్లీ, పడిక్కల్ అర్ధ శతకాలు




బెంగళూరు: ఐపీఎల్-18లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) అదరగొట్టింది. ఈ సీజన్‌లో ప్రత్యర్థులను వారి సొంతగడ్డపై మట్టికరిపిస్తున్న బెంగళూరు..చిన్నస్వామిలో హ్యాట్రిక్ ఓటముల తర్వాత తొలి విజయాన్ని నమోదు చేసింది. గురువారం రాజస్థాన్ రాయల్స్‌తో హెూరాహెూరీగా జరిగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో బెంగళూరు.. ప్రత్యర్థిని 11 పరుగుల తేడాతో ఓడించింది.

206 పరుగుల భారీ ఛేదనలో రాజస్థాన్.. 194/9 వద్దే ఆగిపోయింది. యశస్వి జైస్వాల్ (19 బంతుల్లో 49, 7 ఫోర్లు, 3 సిక్సర్లు), ధ్రువ్ జురెల్ (34 బంతుల్లో 47, 3 ఫోర్లు, 3 సిక్సర్లు) పోరాడినా ఆఖర్లో తడబడ్డ రాజస్థాన్‌కు మరో అపజయం తప్పలేదు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన బెంగళూరు.. విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 70, 8 ఫోర్లు, 2 సిక్సర్లు), దేవ్‌దత్ పడిక్కల్ (27 బంతుల్లో 50, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) అర్ధ శతకాలతో చెలరేగడంతో ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205/5 పరుగుల భారీ స్కోరు సాధించింది.

**దూకుడుగా మొదలై..**

భారీ ఛేదనను రాజస్థాన్ దూకుడుగానే ఆరంభించింది. భువీ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచిన యశస్వి.. వైభవ్ (16)తో కలిసి తొలి వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. దయాల్ రెండో ఓవర్లో 4, 4, 6తో రెచ్చిపోయిన జైస్వాల్.. హాజిల్‌వుడ్ ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లు దంచాడు. భువీ 5వ ఓవర్లో తొలి బంతిని ఎక్స్‌ట్రా కవర్స్ దిశగా భారీ సిక్సర్ బాదిన వైభవ్.. రెండో బంతికి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. హాజిల్‌వుడ్ 6వ ఓవర్లో రెండు బౌండరీలతో పాటు ఓ సిక్సర్ కొట్టిన జైస్వాల్.. షార్ట్ లెంగ్త్ బంతిని ఆడబోయి మిడ్‌వికెట్‌లో షెపర్డ్‌కు దొరికిపోయాడు. క్రీజులోకి రావడంతోనే సిక్సర్‌తో బాదుడు మొదలెట్టిన నితీశ్ (28).. దయాల్ బౌలింగ్‌లో రెండు బౌండరీలు రాబట్టాడు.

**ఆఖర్లో తడబడి..**

9 ఓవర్లకే వంద పరుగుల మార్కును దాటిన రాజస్థాన్.. స్పిన్నర్ల రాకతో తడబడింది. పది బంతుల్లోనే రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో జోరు మీద కపిపించిన సారథి రియాన్ పరాగ్ (22)ను కృనాల్ పదో ఓవర్లో ఫస్ట్‌బాల్‌కే బోల్తా కొట్టించాడు. సుయాశ్ వికెట్లేమీ తీయకపోయినా పరుగులను కట్టడి చేశాడు. కృనాల్.. 14వ ఓవర్లో నితీశ్‌నూ ఔట్ చేయడంతో రాజస్థాన్ కష్టాల్లో పడింది.

హెట్‌మెయర్ (11)ను హాజిల్‌వుడ్ పెవిలియన్‌కు పంపాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా జురెల్ మాత్రం క్రీజులో నిలిచాడు. చివరి 3 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 40 పరుగులు అవసరమవగా.. భువీ 18వ ఓవర్లో జురెల్ 6, 4, 4 రాబట్టగా శుభమ్ (12) ఓ సిక్సర్ కొట్టడంతో రాజస్థాన్ గెలుపు రేసులోకి వచ్చింది. కానీ హాజిల్‌వుడ్.. 19వ ఓవర్లో ఒకే పరుగిచ్చి జురెల్, ఆర్చర్‌ను ఔట్ చేశాడు. దయాల్ ఆఖరి ఓవర్లో తొలి బంతికే శుభమ్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు విజయం ఖరారైంది.

**కోహ్లీ.. తగ్గేదేలే**

సొంతగడ్డపై ఆడిన గత మూడు మ్యాచ్‌లతో పోలిస్తే ఈ మ్యాచ్‌లో బెంగళూరు బ్యాటింగ్ మెరుగైంది. దూకుడు మీదున్న ఓపెనింగ్ ద్వయం ఫిల్ సాల్ట్ (26), కోహ్లీ.. ఆరంభం నుంచే రాజస్థాన్ బౌలర్లపై ఎదురుదాడికి దిగింది. తొలి వికెట్‌కు ఈ ఇద్దరూ 6.4 ఓవర్లలోనే 61 పరుగులు జోడించి బెంగళూరుకు శుభారంభం అందించారు. ఆర్చర్ మొదటి ఓవర్‌లో కోహ్లీ బౌండరీతో పరుగుల వేటకు శ్రీకారం చుట్టి అతడే వేసిన మూడో ఓవర్లోనూ ఫైన్‌లెగ్, స్కేర్ లెగ్ దిశగా ఫోర్లు కొట్టాడు.

తుషార్ 5వ ఓవర్లో సాల్ట్ రెండు బౌండరీలు రాబట్టాడు. పవర్ ప్లే తర్వాత బంతినందుకున్న హసరంగ.. తన తొలి ఓవర్‌లోనే సాల్ట్‌ను ఔట్ చేయడంతో బెంగళూరు తొలి వికెట్ కోల్పోయింది. సాల్ట్ నిష్క్రమించినా అతడి స్థానంలో వచ్చిన పడిక్కల్‌తో కలిసి కోహ్లీ బెంగళూరు ఇన్నింగ్స్‌ను నడిపించాడు. సందీప్ 12వ ఓవర్లో రెండు ఫోర్లతో కోహ్లీ ఈ సీజన్‌లో ఐదో అర్ధ శతకాన్ని నమోదు చేశాడు.

తుషార్ 15వ ఓవర్లో పడిక్కల్ రెండు భారీ సిక్సర్లతో ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఇదే ఓవర్లో కోహ్లీ కూడా ఓ సిక్సర్ బాదడంతో బెంగళూరు ఖాతాలో 22 పరుగులు చేరాయి. ఆర్చర్ 16వ ఓవర్లో కోహ్లీ.. నితీశ్‌కు క్యాచ్ ఇవ్వడంతో 95 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. సందీప్ ఒకటే ఓవర్లో పడిక్కల్, పటీదార్ (1)ను ఔట్ చేసినా ఆఖర్లో టిమ్ డేవిడ్ (23), జితేశ్ శర్మ (20 నాటౌట్) మెరుపులతో బెంగళూరు స్కోరు 200 పరుగులు దాటింది.

**సంక్షిప్త స్కోర్లు**

బెంగళూరు: 20 ఓవర్లలో 205/5 (కోహ్లీ 70, పడిక్కల్ 50, సందీప్ 2/45, హసరంగ 1/30)బీ

రాజస్థాన్: 20 ఓవర్లలో 193/9 (జైస్వాల్ 49, జురెల్ 47, హాజిల్‌వుడ్ 4/33, కృనాల్ 2/31)

## పాకిస్తాన్‌తో క్రికెట్ సంబంధాలు పూర్తిగా తెగినట్టేనా?

పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడి తర్వాత ఇప్పుడు పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పాలని భారతదేశం నిశ్చయించుకుంది. భారతదేశం ఉగ్రవాద దేశానికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంది. బుధవారం (ఏప్రిల్ 23, 2025) ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సీసీఎస్ సమావేశంలో సింధు జల ఒప్పందం రద్దు, పాకిస్థానీయులకు వీసాలు ఇచ్చేందుకు నిరాకరించడం వంటి అనేక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పుడు బీసీసీఐ తరపున బిగ్ స్టేట్మెంట్ వచ్చింది. భవిష్యత్తులో భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరుగుతుందా లేదా అనే దానిపై కీలక ప్రకటన చేసింది. బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పహల్గామ్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. దుర్ఘటనలో నష్టపోయిన బాధితులకు అండగా నిలబడాల్సిన టైం అని అన్నారు. ఈ ఘటనతో భారత్ , పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలు ఎలా ఉంటాయనే ప్రశ్నిస్తే.... ప్రభుత్వం ఏమి చెబితే అది చేస్తామని అన్నారు. ప్రభుత్వం గతంలో నిర్ణయించినందుననే ఇప్పటి వరకు పాకిస్థాన్‌తో ద్వైపాక్షక సిరీస్‌లు ఆడం లేదు. ఇకపై కూడా పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండవు. ఐసీసీ ఈవెంట్ విషయానికి వస్తే, ఐసీసీ ఇన్వాల్వమెంట్ కారణంగా ఆడుతున్నాము అని అన్నారు. రెండు జట్ల మధ్య చివరి ద్వైపాక్షిక లిమిటెడ్ ఓవర్స్ (50 ఓవర్లు) సిరీస్ 2012-13లో జరిగింది, ఆ సమయంలో భారత్ వచ్చిన పాకిస్థాన్ ఈ సిరీస్ అడింది. పాకిస్థాన్ జట్టు 2023 వన్డే ప్రపంచ కప్ సమయంలో ఆడటానికి వచ్చింది. పాలఘాట్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన ఉన్నత స్థాయి సీసీఎస్ సమావేశం జరిగిన కొన్ని గంటల తర్వాత, పాకిస్థాన్ ప్రధానమంత్రి షాహబాజ్ షరీఫ్ జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం గురువారం ఏప్రిల్ 24న జరగాలి. ఈ ప్రకటన పాకిస్థాన్ ఉప ప్రధానమంత్రి మరియు విదేశాంగ మంత్రి ఇషాక్ డార్ ద్వారా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ %శ%లో పోస్టు చేశారు. జాతీయ భద్రత చర్చ ప్రధాన అంశం అని ధృవీకరించారు. ఇంకా ఏం రాశారంటే... "ప్రధానమంత్రి మొహమ్మద్ షాహబాజ్ షరీఫ్ భారత ప్రభుత్వ ప్రకటనకు ప్రతిస్పందనగా గురువారం ఉదయం ఏప్రిల్ 24న జాతీయ భద్రతా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు." అని తెలిపారు.




## జట్టులోకి సంజూ శాంసన్ ?




సంజూ శాంసన్ నేతృత్వంలోని రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్ 2025లో దారుణ పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆ జట్టు చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల లాగే ఆరు మ్యాచ్‌లలో పరాజయాలను చవిచూసింది. ప్లేఆఫ్స్ అవకాశాలు చాలావరకు తగ్గిపోయాయి. ఈ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ అంతగా రాణించడం లేదు. రాజస్థాన్ కెప్టెన్ సంజు శాంసన్ కూడా ఈ సారి అంతగా ఆకట్టుకునే ప్రదర్శన చేయకపోవడం గమనార్హం. ఈ సీజన్‌లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా సంజు శాంసన్ మూడు మ్యాచ్‌లు ఆడాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ సందర్భంగా సంజూ శాంసన్ గాయపడ్డాడు. ఇంకా పూర్తి స్థాయిలో కోలుకోలేదు. గాయం కారణంగా సంజూ శాంసన్ చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. నేడు రాజస్థాన్ రాయల్స్ జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో తలపడనుంది. ఈ క్రమంలో సంజూ శాంసన్ ఆరోగ్య పరిస్థితి గురించి రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ కీలక అప్డేట్ ఇచ్చాడు. సంజూ శాంసన్ ఆరోగ్యంగా లేదని.. వైద్య బృందం తనకు ఆడటానికి అనుమతి ఇవ్వలేదని ఆయన అన్నారు. సంజూ శాంసన్ ఈ సీజన్‌లో ఏడు మ్యాచ్ లు ఆడాడు. సగటున 30 కన్నా ఎక్కువ పరుగులతో 140 స్ట్రైక్ రేట్‌తో 224 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన మ్యాచ్ లో సంజూ శాంసన్ రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగినట్లు రాహుల్ ద్రవిడ్ మీడియా సమావేశంలో చెప్పాడు. సంజూ శాంసన్ లక్నోతో జరిగిన మ్యాచ్ లో ఆడలేకపోయాడని.. ఆర్సీబీతో జరిగే మ్యాచ్ లో ఆడడానికి వైద్యులు అతనికి అనుమతి ఇవ్వలేదని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. సంజూ శాంసన్ ఎందుకు ఆడడం లేదో కూడా ద్రవిడ్ వివరించాడు. వైద్యుల సలహా ప్రకారం వచ్చే మ్యాచ్‌లలో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పాడు. ఫిజియోను కూడా సంజూ శాంసన్ తో ఉంచామని తద్వారా అతడినికి చికిత్స జరుగుతోందన్నారు. వీలైనంత త్వరగా సంజూ కోలుకునేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. సంజూ ఆరోగ్యాన్ని ప్రతి రోజూ పర్యవేక్షిస్తున్నామన్నారు. సంజూ శాంసన్ తిరిగి జట్టులోకి ఎప్పుడు చేరతాడనేది చెప్పలేమని ద్రవిడ్ చెప్పుకొచ్చాడు. నేడు ఆర్సీబీతో రాజస్థాన్ జట్టు తలపడనుంది. ఆ తర్వాత ఏప్రిల్ 28న గుజరాత్ టైటాన్స్ జట్టుతో మ్యాచ్ ఆడనుంది. మే 1న సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో ముంబై ఇండియన్స్ తో జరిగే మ్యాచ్ ఆడనుంది.



## రాజాసాహబ్ విడుదలపై తొలగని సందిగ్ధత

బాహుబలి' మూవీస్‌తో పాన్ ఇండియా స్టార్‌గా ప్రభాస్ రేంజ్.. క్రేజ్ ఎలా పెరిగిపోయిందో చెప్పక్కర్లేదు. కానీ, ఆ తర్వాత వచ్చిన సినిమాలు నిరాశనే మిగిల్చాయి. ఇక 'సలార్' హిట్ తో ఖుషీలో ఉన్న ఆయన ఫ్యాన్స్.. 'కల్కి 2898 ఏడీ' సినిమా భారీ విజయం సాధించడంతో పండగ చేసుకున్నారు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో వరుస ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. 'రాజాసాబ్', దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తో 'స్పిరిట్', 'కల్కి 2898 ఏడీ పార్ట్ – 2' ఇలా వరుస పెట్టి చూసుకుంటే అరడజను పైనే సినిమాలు లైన్ లో పెట్టాడు ప్రభాస్. అయితే ఇందులో విడుదలకు సిద్ధంగా ఉన్న మూవీ అంటే 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్నా ఈ మూవీని పూర్తి హార్రర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు మేకర్స్. దీంతో ఇప్పటికే ప్రేక్షకులో ఈ మూవీ పై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ప్రభాస్ సరసన మాలవిక మోహన, నిధి అగర్వాల్ నటిస్తున్నారు. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతుంది. కానీ ఇప్పటి వరకు రిలీజ్ డేట్ మాత్రం ప్రకటించలేదు. గతంలో ఏప్రిల్ 10న ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. కానీ, ఈ సినిమా పనుల్లో ఆలస్యం అవుతుండటంతో ఈ మూవీ రిలీజ్ వాయిదా పడింది. అయితే, తాజాగా ఈ సినిమా రిలీజ్‌పై దర్శకుడు మారుతి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చారు. ఓ ఆటోరిక్షాపై రాజాసాబ్‌లోని ప్రభాస్ ఫోటో ఉండటాన్ని ఆయన తన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ ఫోటోకు ఆయన 'అలర్ట్.. వేడి గాలులు మే లో మరింత పెరగనున్నాయి' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. దీంతో త్వరలోనే 'రాజా సాబ్' నుంచి ఓ సాలిడ్ అప్డేట్ అయితే రానుందని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీదేవిని బాగా ఆరాధించాను

### నటుడు నాని మనసులో మాట




తన సినిమాను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాని ఎప్పుడూ ముందుంటారు. ఆయన నటించిన తాజా సినిమా 'హిట్ 3'. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా గడపుతున్నారు నాని. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ.. తనకు ఇష్టమైన హీరోయిన్ గురించి చెప్పారు. శ్రీదేవి అంటే ఎంతో ఇష్టం. ఆమెను ఆరాధించాను. 'క్షణ క్షణం' సినిమా ఎన్నిసార్లు చూశానో లెక్కలేదు. లక్షల సార్లు చూడగలిగిన చిత్రమది. ఆమె అంత అందంగా ఎలా ఉన్నారో నాకు ఇప్పటికీ అర్థం కాదు. ఆ సినిమాకే శ్రీదేవి అందాన్ని తెచ్చారని తెలిపారు. 'హిట్ 3', అజయ్ దేవ్‌గణ్ 'రైడ్ 2' ఒకే రోజు విడుదలవుతున్నాయి కదా.. పోటీ తప్పదా అనే ప్రశ్నకు ఆసక్తికర సమాధానమిచ్చారు. రైడ్ 2'కు ప్రాధాన్యమివ్వండి. అజయ్ సర్‌తో నాకు పోటీ– లేదు. మీకు వీలుంటే 'హిట్ 3'ను థియేటర్‌లో చూడండి‘ అని చెప్పారు. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా రూపొందుతోన్న సరికొత్త చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా సిద్ధమవుతోంది. ఇందులో నాని సరసన శ్రీనిధి శెట్టి నటించారు. ఎలాంటి సినీ నేపథ్యం లేకుండా ఇండస్ట్రీక్రి వచ్చి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు నాని. తాజాగా ఆయన ఓ అభిమానిని ప్రోత్సహించిన తీరు అందరినీ ఆకట్టుకుంటోంది. 'హిట్ 3' ప్రమోషన్‌లో భాగంగా ఆయన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన ఓ అభిమాని తన వద్ద మంచి కథ ఉందని చెప్పారు. దీంతో నాని అతడిని స్టేజ్ పైకి పిలిచి మాట్లాడారు. కథకు సంబంధించిన స్క్రిప్ట్ పేపర్‌ను తీసుకున్నారు. తప్పకుండా దాన్ని చదివి రిప్లై ఇస్తానని చెప్పారు. ‘మిమ్మల్ని చూస్తుంటే సినిమాపై మీకున్న అభిమానం కనిపిస్తుంది. ఇలానే ఉండండి. ఏదో ఒకరోజు గొప్ప దర్శకుడు అవుతారు‘ అని ప్రోత్సహించారు. అతడిని ప్రేమగా హత్తుకున్నారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



## ఊహించని ట్విస్ట్ కు జాన్వీ సిద్ధంగా!

అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీ కపూర్ ఇప్పటికే బాలీవుడ్..టాలీవుడ్ లో సత్తా చాటు తుంది. నటిగా తిరుగు లేకుండా దూసుకుపోతుంది. ఏకంగా స్టార్ హీరోలే టార్గెట్ గా సినిమాలు చేస్తోంది. బాలీవుడ్ కంటే గొప్ప అవకాశాలు టాలీవుడ్ లో అందుకుంటుంది. ఇదంతా కేవలం శ్రీదేవి పై ఉన్న అభిమానంతో సాధ్యమవుతుంది? అన్నది అంతే వాస్తవం. జాన్వీ ట్యాలెంట్ చూసి వచ్చిన అవకాశాలు కావివి. టాలీవుడ్ తో శ్రీదేవికి ఉన్న అనుబంధం..ఆ ఇమేజ్ తోనే ఇక్కడ అవకాశాలు వస్తున్నాయి. లేదంటే అంత టఫ్ కాంపిటీషన్ లో ఎంతో మంది ట్యాలెంటెడ్ భామల్ని పక్కన బెట్టి జాన్వీకి ఎలా కట్టబెడతారు అవకా శాలు. ఇది అంతా అంగీకరించాల్సిన వాస్తవం. ఆ సంగతి పక్కన బెడితే జాన్వీ కపూర్ కోలీవుడ్ లాంచింగ్ పై కూడా ఆసక్తి నెలకొన్న సంగతి తెలిసిందే. అమ్మడు అరవ ప్రాంతానికి ఎప్పుడు వెళ్తుందంటూ సోషల్ మీడియాలో పెద్ద డిబేట్ సైతం నడిచింది. అక్కడా టాలీవుడ్ తరహాలో కోలీవుడ్ స్టార్లను టార్గెట్ చేస్తుందా? అన్న సందేహాలు వ్యక్తమయ్యాయి. కానీ కోలీవుడ్ లో జాన్వీ ఎంట్రీ ఓ వెబ్ సిరీస్ తో షురూ చేస్తుంది. పా రంజిత్ దర్శకత్వంలో జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలో ఓ వెబ్ సిరీస్ కు సన్నాహాలు చేస్తున్నారు. కొన్ని నెలలుగా రంజిత్ తో జాన్వీ టచ్ లో ఉన్నట్లు ..చర్చలు జరుపుతున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇది కంప్లీట్ గా జాన్వీని మెయిన్ లీడ్ లో పెట్టి చేస్తోన్న వెబ్ సిరీస్ . అణిచివేత, సామాజిక సమస్యలే ప్రధాన అంశంగా హైలైట్ చేస్తున్నారు. జులైలో షూటింగ్ మొదల వుతుంది. మొత్తానికి జాన్వీ తొలి వె బ్ సిరీస్ ఈ విధంగా షురూ అవుతుందని తాను కూడా ఊహించి ఉండదు. ఇంత వరకూ అమ్మడు బాలీవుడ్ లో కూడా వెబ్ సిరీస్ లు చేయలేదు. అక్కడ వచ్చిన అవకాశాలు సైతం కాదంది. కానీ కోలీవుడ్ లో వెండి తెరకంటే ముందు ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తుంది.



## మలైకాను ఇలా చూస్తే మళ్లీ మళ్లీ కెవ్వు కేక

వేడెక్కించే ఫోజులతో వెబ్‌ను తగలబెట్టడం ఎలానో మలైకాకు తెలిసినంతగా ఎవరికీ తెలీదేమో! తాజాగా మరోసారి 51 ఏళ్ల మలైకా చెలరేగి ఫోజులిచ్చింది. తాజా ఫోటోషూట్‌లో రెడ్ హాలి లుక్ తో ఈ బ్యూటీ మైండ్ బ్లాక్ చేసింది. మలైకా ఎరుపు రంగు బాడీ కాన్ దుస్తుల్లో సెల్ఫీలు దిగుతూ బోల్డ్ పోజ్ లతో రెచ్చిపోయి అందాలను ప్రదర్శించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ గా మారింది. నెటిజనులు మలైకా లుక్స్ పై ప్రశంసలు కురిపించడంలో తలమునకలుగా ఉన్నారు. ఒక నెటిజన్ %-%వ్వావ్ బ్యూటీ%-% అంటూ పొగిడేయగా, మరొక అభిమాని గుడ్నెస్ గ్రేషియస్..ఎర్రటి దుస్తులు, ఎర్రటి పెదవులు, ఎర్రటి హాలి యాటిట్యూడ్!! అని వ్యాఖ్యానించారు. అయితే మలైకా షేర్ చేసిన ఫోటోగ్రాఫ్స్ లో మిడ్ రిఫ్ ని ప్రదర్శించిన ఓ ఫోటోగ్రాఫ్ లో నడుముపై స్ట్రెచ్ మార్క్స్ కనిపిస్తున్నాయి. మలైకా లేట్ ఏజ్ లను తన అందాలను కాపాడుకునేందుకు నిరంతరం యోగా, మెడిటేషన్, జిమ్ తో తనవంతు ప్రయత్నాల్లో ఉంది. కానీ ఏజ్ ని మాత్రం దాచలేకపోతోంది. కొన్నేళ్ల క్రితం గబ్బర్ సింగ్ లో కెవ్వు కేక ఐటమ్ పాటలో నర్తించిన మలైకా వృద్ధాప్య ఛాయలపై చాలా విమర్శలొచ్చిన సంగతి తెలిసిందే. ఆ పాటలో మలైకా లుక్స్ కుర్రకారును అస్సలు ఆకట్టుకోలేదు. కెరీర్ మ్యాటర్ కి వస్తే... ప్రస్తుతం రెమో డిసౌజాతో కలిసి %-%హిప్ హాప్ ఇండియా 2%-% అనే డ్యాన్స్ రియాలిటీ షోకు జడ్జిగా వ్యవహరిస్తున్నారు. బుల్లితెరపై పలు డ్యాన్స్ షోలకు న్యాయనిర్ణేతగా ఉన్నారు. ఇటీవల అర్జున్ కపూర్ నుంచి విడిపోయాక సోలో లైఫ్ ని లీడ్ చేస్తూ కెరీర్ పైనే మలైకా ఫోకస్ చేస్తోంది.



## నేను పక్కా భారత్ మూలాలున్న వ్యక్తినే

ప్రభాస్ మూవీ హీరోయిన్ ఇమాన్వీ స్పష్టం కాశ్మీర్‌లోజరిగిన మారణకాండ మీద ఆగ్రహావేషాలు వ్యక్తమవుతున్నాయి. పాకిస్తాన్ నటీనటులను మన సినిమాల్లో నటింపజేయకూడదంటూ ఒక డిమాండ్ వినిపిస్తోంది. అందులో ముఖ్యంగా ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా మీద ఆ ఎఫెక్ట్ పడే అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న ఇమాన్వీ పాకిస్తాన్ మూలాలు ఉన్న వ్యక్తి. ఆమె తండ్రి గతంలో పాకిస్తాన్ మిలిటరీలో పనిచేశారని, ప్రస్తుతం అమెరికాలో సెటిల్ అయిన ఆమె ప్రభాస్ హీరోయిన్‌గా నటిస్తోందని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ ఘటన మీద ఆమె తాజాగా సోషల్ మీడియా వేదికగా స్పందించింది. జరిగిన దారుణం గురించి స్పందిస్తూ, కాశ్మీర్ ఘటనలో బాధితులైన వారందరికీ ఆమె సంతాపం వ్యక్తం చేసింది. ఇలాంటి వైలెన్స్ ను తాను ఖండిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. అలాగే, తన ఫ్యామిలీ గురించి సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం గురించి స్పందిస్తూ, ‘మా కుటుంబం నుంచి ఎవరికీ పాకిస్తాన్ మిలిటరీతో సంబంధం లేదు. ఈ విషయం ఎలా పుట్టుకొచ్చిందో తెలియదు, కానీ ఈ విషయం సహా ఎన్నో విషయాలు నా గురించి తప్పుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నాయి. ఇంకా బాధించే విషయం ఏమిటంటే, బాధ్యత కలిగిన జర్నలిస్టులు, మీడియా అవుట్‌లెట్‌లు కూడా సోషల్ మీడియాని ఫాలో అవుతున్నారు కానీ నిజానిజాలు ఖరారు చేసుకుని స్పందించడం లేదు. నేను ఒక ప్రౌడ్ ఇండియన్-అమెరికన్. నేను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడతాను. మా తల్లిదండ్రులు యూత్‌లో ఉన్నప్పడే అమెరికాలోని లాస్ ఏంజిల్స్, కాలిఫోర్నియాకి షిఫ్ట్ అయ్యారు. వారు అమెరికా పౌరులయ్యారు. అమెరికాలో నా యూనివర్సిటీ- ఎడ్యుకేషన్ పూర్తయిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డాన్సర్‌గా మారాలని అనుకున్నాను. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీల్రో నాకు వచ్చిన అవకాశాలకు నేను చాలా కృతజ్ఞురాలిని. ఖచ్చితంగా నేను భారత మూలాలు ఉన్న వ్యక్తిని. దయచేసి ఈ విషయంలో నన్ను బ్యాడ్ చేయకండి అంటూ ఆమె చెప్పుకొచ్చింది.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463